RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :230 శనివారం , డిసెంబర్ 13, 2025, పేజీలు -20 వెల :5/-

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

- ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం
- జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటీ సిఎం భట్టి, శ్రీధర్ బాబుల చర్చ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు -మిగతా2లో

# మహిళలకు గుడ్‌న్యూస్..

## ఉచిత ఎలక్ట్రిక్ బస్సులతో పాటు.. ఇది కూడా






**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని అందించింది రేవంత్ సర్కార్. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే సౌలభ్యం లభించింది. దీంతో ఆర్టీసీలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. అలాగే ఆర్టీసీకి కూడా దీని వల్ల లాభం చేకూరుతోంది. ఈ పథకం ప్రారంభించి రెండేళ్లు ముగిసిన క్రమంలో ప్రభుత్వం మహిళలకు మరో శుభవార్త అందించింది. ఇకపై అన్ని ఎలక్ట్రిక్ బస్సుల్లోనూ మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ బస్సుల్లో ఈ సౌకర్యం ఉందని, భవిష్యత్తులో తీసుకురానున్న అన్ని ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుందని పొన్నం ప్రభాకర్ -మిగతా2లో

# సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ



## మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమచారం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ -మిగతా2లో

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

## ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు

## పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, -మిగతా2లో

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

- లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం
- చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు



**తెలంగాణపత్రికప్రతినిధి:** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. -మిగతా2లో



# కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

## సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు.1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో -2లో

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్




# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం



- -44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ
- -వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది
- -పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**తెలంగాణపత్రికప్రతినిధి:** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత -మిగతా2లో

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

## ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసంపై విచారణ



**తెలంగాణపత్రికప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శు క్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు.ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు 2లో

# భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

## సుప్రీంలో పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం
## అందరినీ చంద్రమండలానికి తరలించాలా అని వ్యాఖ్య



**తెలంగాణపత్రికప్రతినిధి:** ప్రజల్ని చంద్రుడి పైకి తరలించాలా? మరెక్కడికైనా పంపాలా? అంటూ సుప్రీంకోర్టు శుక్రవారం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. భారతదేశ జనాభాలో 75 శాతం మంది భూకంపాల జోన్‌లోనే ఉన్నారని, భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను -మిగతా2లో

# ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి

## సుమోటోగా విచారణకు సిద్ధం



**తెలంగాణపత్రికప్రతినిధి:** విమానాల రద్దుతో దేశీయ విమాన రంగంలో కలకలం రేపిన ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. మార్కెట్‌లో న్యాయబద్ధమైన పోటీకి సంబంధించి ఇండిగో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించిందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ప్రాథమిక పరిశీలన ప్రారంభించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, -మిగతా2లో

# భార్యాభర్తల మధ్య గొడవలు

## మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

**తెలంగాణపత్రికప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. -మిగతా2లో

## మహిళలకు గుడ్‌న్యూస్‌.. ఉచిత ఎలక్ట్రిక్ బస్సులతో పాటు.. ఇది కూడా

**-మొదటిపేజీ తరువాయి:** ప్రస్తుతం మహిళలు తమ ఆధార్ కార్డు చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. అయితే త్వరలో ప్రభుత్వం ఇందులో మార్పులు చేయనుంది. మహిళలకు ఒక స్మార్ట్ కార్డును అందించనుంది. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేసేలా ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది. ఆధార్ కార్డు విషయంలో బస్సుల్లో మహిళలు, ఆర్టీసీ సిబ్బంది మధ్య వివాదాలు జరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ కార్డ్ నిర్ణయం తీసుకున్నారు అధికారులు. త్వరలోనే ఈ కార్డులను జారీ చేసే అవకాశముందని తెలుస్తోంది. ఆధార్ కార్డుతో సంబంధం లేకుండా ఈ స్మార్ట్ కార్డు ఉపయోగించి మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చు. ఇప్పటివరకు 251 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. 2023 డిసెంబర్ 9న ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని స్టార్ట్ చేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందబాటులోకి వచ్చాక దేవాలయాల సందర్శన పెరిగిందని చెబుతున్నారు.

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

**-మొదటిపేజీ తరువాయి:** 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు.ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

**-మొదటిపేజీ తరువాయి:** దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించ నుంది. ఆ తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఉన్నతన్యాయస్థానం కీలక

## ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి

**-మొదటిపేజీ తరువాయి:** జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇండిగో విషయంలో సీసీఐ సుమోటోగా దృష్టి సారించింది. మార్కెట్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్స్‌గా ఉన్న ఇండిగో తన స్థాయిని దుర్వినియోగ పరిచిందా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అయితే, ఈ అంశంలో ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు దాఖలు కాలేదు. స్థూలంగా మార్కెట్‌లో ఇండిగోకు ఉన్న ఆధిపత్యంతో పాటు వివిధ మార్గాల్లో సంస్థ స్థితిని కూడా పరిశీలిస్తున్నామని అధికారి ఒకరు తెలిపారు. అధిక ధరలు, ఇతరులకు మార్కెట్‌లో స్థానం దక్కకుండా చేయడం వంటి ఉల్లంఘనలు జరిగాయో లేదో తేల్చేందుకు రంగంలోకి దిగారు. మార్కెట్‌లో ఆధిపత్య సంస్థగా ఉండటంలో తప్పు లేదని, ఈ స్థానాన్ని దుర్వినియోగ పరిస్తేనే తప్పు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం, సీసీఐ తొలుత ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశీలన నిర్వహిస్తుంది. ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమికంగా తేలితే పూర్తి స్థాయి దర్యాప్తు మొదలవుతుంది. ఇప్పటికే ఇండిగోపై డీజీసీఏ దృష్టి పెట్టింది.్ఘ÷÷-లట్‌ల రద్దుకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. పైలట్ డ్యూటీ, విశ్రాంతికి సంబంధించిన కొత్త నిబంధనలకు అనుగుణంగా ఎ÷-లానింగ్ లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రధాన కారణం ఇదే అయి ఉండొచ్చన్న అంచనాకు అధికార వర్గాలు వచ్చాయి. ఇక డీజీసీఏ ఇప్పటికే ఇండిగో ప్రధాన కార్యాలయంలో కార్యకలాపాల పర్యవేక్షణకు ఇద్దరు ప్యానల్ సభ్యులను పంపించింది.్ఘ÷÷-లట్ ఆపరేషన్స్, చెల్లింపులు, ప్యాసెంజర్‌లకు సహాయం అందించడం తదితర అంశాలను పర్యవేక్షిస్తోంది. ఇక ఇండిగో వ్యవహారాలను పర్యవేక్షించేందుకు డిప్యుటేషన్‌పై వెళ్లిన నలుగురు ఫ్లైట్ ఆపరేషన్ ఇన్‌స్పెక్టర్‌లపై కూడా వేటు పడింది. దీంతో పాటు సంస్థలోని సిబ్బంది నిర్వహణ, విధుల కేటాయింపు, డ్యూటీలకు సంబంధించిన కొత్త నిబంధనల కోసం సంస్థ ఏమేరకు సంసిద్ధంగా ఉందో తేల్చేందుకు నలుగురు సభ్యులతో ఓ కమిటీని కూడా ఏర్పాటయ్యింది.

## భార్యాభర్తల మధ్య గొడవలు

**-మొదటిపేజీ తరువాయి:** రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్థలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

**-మొదటిపేజీ తరువాయి:** రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ంఎ టూల్స్?జ్గీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఇందన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణభాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, ప్రణాళిక శాఖ సెక్రటరీ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

**-మొదటిపేజీ తరువాయి:** ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

# కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

**-మొదటిపేజీ తరువాయి:** 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు. పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్గకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

**-మొదటిపేజీ తరువాయి:** సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

**-మొదటిపేజీ తరువాయి:** బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

## భూకంపాలపై చర్యలకు ఆదేశించండి

**-మొదటిపేజీ తరువాయి:** ఈ కేసును జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు వినిపించేందుకు పిటిషన్ స్వయంగా హాజరయ్యారు. గతంలో ఢిల్లీ మాత్రమే అధిక భూకంప జోన్ భాగంలో ఉండేదని, కానీ ఇటీవల భారత్ జనాభాలో 75 శాతం మంది ఈ జోన్ లో ఉన్నారని తెలిపారు. దీనికి ప్రతిగా..అయితే మనం అందర్ని చంద్రుడిపైకి లేదా మరెక్కడికైనా తరలించాలా అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఇటీవల జపాన్ లో పెద్ద భూకంపం వచ్చిందని పిటిషనర్ చెప్పారు. మనం ముందుగా ఈ దేశంలోకి అగ్నిపర్వతాలు తీసుకురావాలి, అప్పుడు మనం భారత్‌ను జపాన్‌తో పోల్చవచ్చు అని ధర్మాసనం పేర్కొంది.భూకంపం సంభవించినప్పుడు నష్టాన్ని తగ్గించడానికి అధికారులు ఏర్పాట్లు చేయాలని పిటిషనర్ కోరాడు. దీనికి ప్రతిగా అది ప్రభుత్వం చూసుకోవాల్సిన విషయమని, ఈ కోర్టు దీనిని చేయలేదని, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం చెప్పింది.

# అండగా ఉంటా ఆలోచించండి బ్యాట్ గుర్తుకు ఓటెయ్యండి

- మాల్ గ్రామ ప్రజల కోసమే నా జీవితం అంకితం
- బాధ్యతాయుతమైన పాలన అందిస్తా
- గెలుపు బాటలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పడకంటి శేఖర్ గౌడ్
- గెలుపు ఖాయమంటున్న గ్రామస్తులు

యాచారం డిసెంబర్ 11 (తెలంగాణ పత్రిక):

సర్పంచ్ గా గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలు అండగా ఉంటానని ఆలోచించి,బ్యాట్ గుర్తుకు ఓటేసి అవకాశం కల్పించాలని పడకంటి శేఖర్ గౌడ్ కోరుతున్నారు.యాచారం మండలం,మాల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పడకంటి శేఖర్ గౌడ్ బరిలో ఉన్నారు.గ్రామస్తులు ఈసారి ఎన్నికల్లో శేఖర్ గౌడ్ ను సర్పంచిగా గెలిపించుకుంటామని ఆయన తరపున ప్రచారం చేస్తున్నారు.సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని తెలిపారు. బ్యాటు గుర్తుకు ఓటెయ్యండి, బాధ్యతా



యుతమైన పరిపాలన ప్రజలకు అందజేస్తానని వివరించారు.గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు,డ్రైనేజీ పునరుద్ధరణ,సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఆయన వివరించారు.శేఖర్ గౌడ్ ప్రచారయాత్రలో ప్రజలంతా బ్రహ్మరథం పడు తున్నారు. మద్దతుగా ప్రజలే ఇంటింట ప్రచారాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ శేఖర్ గౌడ్ స్థానిక సంస్థల బరిలో నిలిచారు.ఖచ్చితంగా స్థానిక సంస్థల



ఎన్నికల్లో గెలిచి ప్రజాసేవకు ముందుంటానని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికల్లో ఆశీర్వదించి,అవకాశం కల్పించాలని సేవ చేస్తానని పేర్కొన్నారు.కష్టపడే వారిని ప్రజలు గుర్తించాలని,ప్రజల కోసం పనిచేసే వారు ఎవరో ప్రజలే తెలుసుకోవాలని హితవు పలికారు.ఎన్నికల్లో బ్యాట్ ప్రభంజనం కొనసాగుతుందని,ఈసారి ఖచ్చితంగా పడకంటి శేఖర్ గౌడ్ గెలవడం ఖాయమని గ్రామస్తులు విశ్వసిస్తున్నారు.

# పరిశుధ్య కార్మికులకు చలి నుంచి ఊరట

- శీతాకాలపు ముఖ కవచం (చలి టోపి) అందజేసిన రాపోలు నవీన్ కుమార్

నేరేడుచర్ల: డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రం నందు పరిశుద్ధ కార్మికులకు 40 మందికి చలి నుంచి ఊరట కలిపించడానికి శీతాకాలపు ముఖ కవచం (చలి టోపి) అందజేసిన రాపోలు నవీన్ కుమార్ ఈ సందర్బంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ వారికి ఎండా, వాన, చలి, పండుగ పబ్బం అనే తేడా ఉండదు అప్పగించిన బాధ్యతలను ఓ యజ్ఞంలా చేయడమే వారికి తెలిసిన విద్య. పట్టణంలో పరిశు భ్రతలో తెల్లని మల్లెల వలే మెరిపించడమే వారి నిరంతర తపన నిరంతరం సమాజ శ్రేయస్సుకు



పాటుపడుతున్న 40 మంది పారిశుధ్య కార్మికుల పట్ల మానవీయంగా స్పందించింది ఎముకలు కొరికే చలినుంచి కాపాడుకోవడానికి చలి టోపిలు అందించడం జరిగింది. పారిశుధ్య కార్మికులు ఎవరేమనుకున్నా పట్టించుకోకుండా కర్తవ్యమే పరమావధిగా నిత్యం రహదారులు, నగర వీధులను శుభ్రపరచటంలో నిమగ్నమవు తుంటారు. తెల్లవారుజామునే రహదారుల వెంట చెత్తను శుభ్రం చేసే వారి పని ఎవరికి పెద్దగా కనిపించకపోవచ్చు కానీ ఒకపూట పట్టణం లో పారిశుధ్య సేవలు నిలిస్తే మాత్రం పరిస్థితి కడు దుర్భరం మరీ ముఖ్యంగా కరోనా విలయతాండవం చేసిన సమయంలో సఫాయి కార్మికుల సేవలు చిరస్మరణీయం.అందుకే మీకోసం మేమున్నాం అని చాటి చెప్పడానికే ఈ చిన్న ప్రయత్నం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్రీ సతీష్ రెడ్డి షేక్ హుస్సేన్ జింకల భాస్కర్ పల్లెపంగ నాగరాజు నాగ చారీ ఇంజమూరి శ్రీనివాస్ షేక్ అన్వర్ రావుల స్వరూప్ రావ్ విజయ్ శనిటరీ బాద్యులు షేక్ జానీ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయం బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లో కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు దేవాలయానికి వచ్చిన పరమేశ్వర్ రెడ్డికీ అర్చకులు దేవాలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు అనంతరం శ్రీ కాలభైరవ స్వామి దేవాలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ఈగ సంతోష్ ముదిరాజ్ నిధానకవి



సుధాకర్ షమీర్పేట్ వినోద్ రెడ్డి కంచమీది శివయ్య ముదిరాజ్ తెల్కల మోహన్‌రెడ్డి లింగంపల్లి రామకృష్ణ సల్లా ప్రభాకర్ రెడ్డి రమాకాంత్ రెడ్డి షమీర్పేట్ రాకేష్ రెడ్డి మంద మురళీకృష్ణ రెడ్డి ఉపేందర్ రాజు రెడ్డిగారి సంజీవ్ రెడ్డి వళ్ళపు శ్రీకాంత్ యాదవ్ ఉపేందర్ రెడ్డి



ఎల్లూరి నర్సింహ రెడ్డి లెక్కల అంజి రెడ్డి దేవి రెడ్డి బొమ్మ రత్నం బీమ్ సేన్ ఉపేందర్ యాదవ్ తుమళ్ల రాజేందర్ రెడ్డి అలుగులు అనిల్ కుమార్ గరిదాస్ వెంకటేష్ సీసాల గణేష్ ప్రమోద నాగూర్ భాషా పీరంభి మమత,రజిత తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక).12/12

అభ్యర్థులను గెలిపించాలి తాటికుంట,దాసరపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని బాసు హనుమంతు నాయుడు గారు అన్నారు. ఈరోజు మల్దకల్మండలం తాటికుంట,దాసరపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిల గెలుపు కోరుతూ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. గత 10 ఏళ్లు కేసీఆర్ చేసిన అభివృద్ధి మళ్ళీ చేసి చూపిస్తామని బాసు హనుమంతు



నాయుడు గారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు.అందుకే ప్రజల్లో రేవంత్ పాలన పై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు .కాంగ్రెస్ నుంచి పోటీలో అభ్యర్థులు ఓట్లు అడగడానికి వెళ్తే గ్యారెంటీలపై నిలదీయాలన్నారు. రైతులు, సాధారణ ప్రజల మద్దతు బీఆర్ఎస్ వైపే



ఉందన్నారు. ఈ నెల 14వ తేదీన గురువారం జరిగే సర్పంచ్ ఎన్నికలు మన అభ్యర్థుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు, మధుసూదన్,తిరుమలేష్,అవనిశ్రీ,వీరేష్ ,నరేష్, రాజేష్, కిషోర్, భాస్కర్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# వెంకటాపూర్ గ్రామ అభివృద్ధి కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన బిజెపి అభ్యర్థి

తెలంగాణ పత్రిక/కొల్చారం/ మండలం

పరిధిలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గంగాయాల మీనా 25 లక్షల బడ్జెట్ హామీ పత్రాన్ని రాసిచ్చారు నేను గెలిస్తే మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో గ్రామ అభివృద్ధి తన అభివృద్ధిగా భావిస్తూ అభివృద్ధి పరచాలని 9 హామీలను ఇచ్చారు 1అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో స్కూల్ నుండి వెంకటేశ్వర గుడి వద్దకు2 బోరు మోటార్లు నాలుగు సింగల్ ఫేస్ మోటార్లు వెంకటేశ్వర గుడి వద్ద పోచమ్మ గుడి వద్ద స్కూల్ వద్ద కొత్త ప్లాట్ల వద్ద 3 సిసి రోడ్లు పెండింగ్లో ఉన్నవి 4 కొత్త రేషన్ కార్డులు పిఎం కిసాన్ ఉజ్వల కనెక్షన్లు 5 4 జంక్షన్ సోలార్ లైట్స్ 6 రేషన్ డీలర్ మన గ్రామంలో ఏర్పాటు చేయడం 7 పోచమ్మ గుడికి గ్రిల్స్ మరియు సిసి రోడ్ ఏర్పాటు చేయడం 8 పెండింగ్ లో ఉన్న ఆసరా పింఛన్లు ఇప్పించడం 9 శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం నోట్.. పది లక్షల రూపాయలతో పెద్దమ్మ గుడి నిర్మాణానికి మెటీరియల్ ఇప్పించడం పైన తెలిపిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని బాండ్ పేపర్ రాసిస్తున్నాను మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తు వేసి గెలిపించగలరని కోరుతున్నాము.



# అనంతసాగర్ లో ఒక్క ఓటు తో విజయం సాధించిన టిఆర్ఎస్ అభ్యర్థి

సంగారెడ్డి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బేగారి నరసింహులు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ పై కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ రికౌంటింగ్ చేయాలని కోరగా, అధికారులు చేపట్టిన రికౌంటింగ్ లో కూడా టిఆర్ఎస్ అధికారులు చేపట్టిన రికార్డులో కూడా టిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు ఒక్కటి అధికంగా వచ్చింది. దీంతో బేకరీ నరసింహులు 11 6 9 ఓట్లతో. సురేష్ 11 6 8 ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. ఒక్క ఓటుతో ఓడిపోయినందుకు ఊర్లో వారలందరూ ఎంత మోసం ఎట్లా జరిగిందని తెలుసుకున్నారు అయినా రికౌంటింగ్ చేసిన గాని ఒక్క ఓటు ఎక్కువ రావడంతో ప్రజలందరూ కరెక్టే లెక్క పెట్టారు సార్లు గాని ఓడిపోవడం ఆయన దురాదృష్టమని వినతిగారు. దేనికైనా తలరాత రాసి ఉండాలి రాజకీయాలంటే రంగ ప్రవేశం చేస్తే సరిపోదు ఇలాంటప్పుడు ఓట్లను ఎక్కువ సంపాదించుకునే సత్తా శక్తి ఉండగలిగే నాయకులై అసలైన నాయకులు అవుతారు దీనికి నిదర్శనం ఒక్క ఓటుతో గెలుపు. ఒక్క ఓటుతో గెలిచిన టైగర్ నరసింహులు నేను ఊరు కోసం ఒక్క ఓటుతో గెలిచిన అందరికీ సహకరించి ఊరందరికీ మేలు చేసే విధంగా అన్ని పనులు చేపిస్తానని ఆయన ఊరందరికీ హామీ ఇచ్చారు.

## అమ్ దాపూర్ గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలిచిన అభ్యర్థి పో రెడ్డి గంగాధర్

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం డిసెంబర్ 12.



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని అందాపూర్ గ్రామంలో నలుగురు అభ్యర్థులు సర్పంచ్ పోటీగా ఉండగా పోరెడ్డి గంగాధర్ భారీ మెజార్టీతో గెలవడం జరిగింది గతంలో సొసైటీ చైర్మన్‌గా చేసిన అనుభవం ఉంది కాబట్టి గ్రామ ప్రజలు ఆయనను గెలిపించడం జరిగింది గ్రామం అభివృద్ధి కోసం తాను పాటుపడతానని దగ్గరగా ఉండి గ్రామ అభివృద్ధి చేయడం తన ధ్యేయ మని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా గ్రామంలోని పరిష్కరిస్తానని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలవడం జరిగింది తాను గెలవడంతో గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది

## తాళ్లపల్లి సర్పంచ్ గా యశోద ఘనవిజయం




సంగారెడ్డి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి మండలం తాళ్లపల్లి గ్రామా సర్పంచ్ గా అంకిని యశోద భారీ మెజారిటీతో ఎన్నుకున్నారు. కాంగ్రెస్ తరపున తమను గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రతి ఒక్కరికి కనిపించేలా పనిచేయ గలరని ఆమె నిరూపిస్తానని తెలియజేశారు గ్రామ అభివృద్ధికి కుటుంబ సభ్యులందరికీ తన వంతు సహాయ సహకారాలు అందిస్తాం అని యశోద తెలియజేశారు పోలింగ్ సిబ్బంది మరియు ఆమె గెలిచినట్టుగా పత్రం ప్రమాణ పత్రం ఇవ్వడం జరిగినది. అలాగే గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తెలియజేస్తే వాటిని పరిష్కరించే ప్రయత్నంలో నేను ఉంటానని ఆమె ఊరందరికీ హామీ ఇవ్వడం జరిగినది.

## కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

నర్సంపేట /చెన్నారావుపేట డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక



చెన్నారావుపేట మండలంలోని కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతు సుధాకర్. గుగులోతు బాలు. బిచ్చు.మూడు స్వామి. మాజీ వార్డ్ మెంబర్ శ్రీను.రవి. పాల్తీయ రవి. బానోత్ సంపత్. రవి. మూడు వినోద్. నునావత్ సీతారాం. బానోత్ శంకర్. గుగులోతు శంకర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమాంస్వామి. గుగులోతు కృష్ణ. స్వామి నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు, గుగు లోతు ప్రభాకర్. కార్యకర్తలు .పార్టీ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## రుద్రూర్ సర్పంచ్ అభ్యర్థిగా విజయం పొందిన ఇందూర్ సునీత చంద్రశేఖర్



**తెలంగాణ దినపత్రిక: డిసెంబర్.12 రుద్రూర్ మండలం :**

రుద్రూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఇందూర్ సునీత చంద్రశేఖర్ సర్పంచ్ ఎన్నికలో 1990 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు..సునీత చంద్రశేఖర్ మాట్లాడుతూ. గ్రామములో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రజలను కలుపుకొని భాగస్వామ్యం చేస్తూ కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంమేనీ తెలియజేస్తూ ప్రజలకు తమకు బారి మెజారీ ట్తో గెలిపించి నందున గ్రామ పంచాయితీకి సేవ చేసే అవకాశం కల్పించి ఓటర్లకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## సాలూర గ్రామ సర్పంచ్ ఎన్నికలో ఘన విజయం పొందిన సోక్కమ్ లావణ్య రవి

**తెలంగాణ దినపత్రిక: డిసెంబర్.12 సాలూర మండలం:**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికలో సాలూర గ్రామ పంచాయితీ స్థానం పై సోక్కమ్ లావణ్య 1391 ఓట్ల మెజార్టీతో గ్రామ సర్పంచ్ గా గెలుపుని కైవసం చేసుకోవడం జరిగింది .సర్పంచ్ బరిలో అభ్యర్థుల మధ్య పోటీ పోటీగా, ఉండగా సోక్కమ్ లావణ్య రవి సర్పంచ్ అభ్యర్థిగా ఘనా విజయం సాధించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు గ్రామ అభివృద్ధికి మార్గంలో సేవ చేస్తూనే ఉంటానని గ్రామ పెద్దల ప్రజల సహకారంతో ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సక్రమంగా వినియోగించి గ్రామా అభివృద్ధికి ప్రధాని లక్ష్యంగా పని చేస్తానని ఓటు వేసిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రామపురం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతా కార్యక్రమం



**నేరేడుచర్ల: డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**

రామాపురం అంగన్వాడి కేంద్రంలో 5 గురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి హాజరైనారు. గర్భిణీ స్త్రీలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భిణీ అని తెలియగానే ఎర్లీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తగినంత నిద్ర, వ్యాయామం సరైన టైంలో టీకాలు తీసుకోవడం మానసిక ప్రశాంతత తో ఉండాలని అప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని .అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మికి ప్రతిరోజు హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు చింతమల్ల ప్రీతి , పట్టేటి అన్నమ్మ, ఆశా కార్యకర్త విజయ రాణి అంగన్వాడి కేంద్రం పరిధిలోని తల్లులు హాజరైనారు.

## అండగా ఉంటా ఆలోచించండి బ్యాట్ గుర్తుకు ఓటేయండి.

**ఎలిగేడు, డిసెంబర్12, (తెలంగాణ పత్రిక)**



ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థుల ప్రచారం జోరందుకుంది. ముప్పిరితోట గ్రామంలో రామిడి శైలజ వెంకట్రాంరెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శైలజ వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమని, గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్‌గా గెలిపిస్తే అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తానని ముప్పిరితోట సర్పంచ్ అభ్యర్థి శైలజ వెంకటరామిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో గ్రామ ప్రజల నుండి మంచి స్పందన ఉంటుందన్నారు. ఈ ఎన్నికలలో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావంతో ఉన్నామని తెలిపారు.

# మూతబడుతున్న టెక్స్టైల్ పార్క్ పరిశ్రమలు తెరిపించాలి

- ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలి
- టెక్స్టైల్ పార్కులో విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలి
- టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్

**సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 12, తెలంగాణ పత్రిక**



తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ టెక్స్టైల్ పార్కును సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా కార్మికుల తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఏర్పడినటు వంటి టెక్స్టైల్ పార్క్ లోని పరిశ్రమలు మూతబడ డానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల ఫలితంగానే పరిశ్రమలు మూతపడుతు న్నాయని అన్నారు.గత 20 సంవత్సరాల క్రితం వేలాదిమందికి ఉపాధి కల్పనలో భాగంగా ఏర్పాటు చేసిన టెక్స్టైల్ పార్క్ లో నేడు 200 మంది కార్మికుల కు కూడా ఉపాధి కల్పించకుండా పోతుందన్నారు ఇలా జరగడానికి ప్రధాన కారణం టెక్స్టైల్ పార్క్ లోని పరిశ్రమలకు విద్యుత్ సబ్సిడీ ప్రభుత్వం అందించక పోవడం , మార్కెట్ సౌకర్యం కల్పించకపోవడం , ప్రాసెసింగ్ డైనింగ్ యూనిట్లను ఏర్పాటు చేయక పోవడం వల్ల ఇతర రాష్ట్రాల పవర్లూమ్ పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న గుడ్డకు పోటీ తట్టుకోలేక సంక్షోభంలో కూరుకపోవడం జరుగుతుందన్నారు టెక్స్టైల్ పార్క్ లోని పరిశ్రమలు రోజురోజుకు మూతపడడం వలన చుట్టుపక్కల ఉన్నటువంటి 5000 కార్మిక కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయిందనీ ఉపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నా రన్నారు. విదేశాల నుండి పరిశ్రమలను ఆహ్వానిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రాష్ట్రంలో ఉన్నటువంటి పరిశ్రమల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని మండిపడ్డారు కేంద్ర మంత్రిగా ఉన్నటువంటి బండి సంజయ్ నేతన్నల ఓట్లు కావాలే తప్ప పరిశ్రమ అభివృద్ధికి ఏనాడు కృషి చేయలేదనీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి టెక్స్టైల్ పార్క్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కార్మికులకు ఉపాధి కల్పించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లు ఇచ్చి కార్మికులకు ఉపాధి కల్పించాలని కార్మికుల ందరికీ కనీస వేతనం 26,000 వచ్చే విధంగా కూలి నిర్ణయించి పిఎఫ్ , ఈఎస్ఐ , బోనస్ సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి కార్మికుల ఉపాధి కొరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ , సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజమౌళి , టెక్స్టైల్ పార్క్ అధ్యక్షులు కూచన శంకర్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గడ్డం రాజశేఖర్ , టెక్స్టైల్ పార్క్ కార్మికులు జెల్ల సదానందం, ఆకుబత్తిని శ్రీకాంత్ , రాజమల్లు , రమేష్ , ప్రభాకర్ , వేణు , మనోహర్ , వరప్రసాద్ ఇతర కార్మికులు పాల్గొన్నారు

## విశ్వం అబాకస్ అండ్ వేదిక్ గణితం జిల్లా స్థాయి పోటీలో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు

- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థుల ను అభినందించిన కరస్పాండెంట్
- కార్పొరేట్ పాఠశాలకు దీటుగా శ్రీ చైతన్య

**వెల్గటూర్ డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)**





విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు జగిత్యాల లోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి 30పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ అండ్ వేదిక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ మన పాఠశాల నుంచి 4గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందిస్తూ శ్రీ చైతన్య అంటే కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యను అందించే పాఠశాల శ్రీ చైతన్య అని తెలిపారు.ఒక జిల్లా స్థాయిలో 30 పాఠశాలలు పాల్గొంటే 26 మంది పిల్లలు ఎంపిక అయితే అందులో మన పాఠశాల నుంచి 4 గురు విద్యార్థులు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని తెలిపారు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉన్న విద్యార్థులతో పోటీపడుతూ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం శ్రీ చైతన్య ఉపాధ్యాయుల బోధనకు నిదర్శనం అని తెలిపారు, మా ఉపాధ్యాయులకు బోధించిన అబాకస్ అండ్ వేదిక్ ట్రైనర్ సురేందర్ ను అభినందిస్తున్నాను ఈ పోటీలో 500 మంది పాల్గొన్నారు, ఆ నలుగురికి కాకుండా ప్రతి పాఠశాలకు బహుమతులు అందించారు ప్రథమ, ద్వితీయ బహుమతులలో మన 26 మంది పిల్లలు విజేతలుగా ఎంపికయ్యారు . వీరు జనవరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని అని విశ్వం ఎడ్యుటెక్ రీజనల్ హెడ్ వినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ అల్లాల శ్రీనివాస్ రెడ్డి గారు మరియు అజయ్ రెడ్డి ఎల్ఎల్బి మోటివేషన్ స్పీకర్ శ్రీహరి హాజరయ్యారు. డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల విద్యా, ఆరోగ్య అభివృద్ధి గురించి వివరించారు. అలాగే పిల్లల్లో గణితం అంటే ఎంతో భయం ఉంటుందని ఈ అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లల్లో సృజనాత్మక శక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకే కాకుండా గణితం అంటే భయం వీడి ఉన్నతంగ యెదిగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేష్, సమత, వనజ, మమత, ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితి, శిరీష, స్వప్న, సువర్ణ, శిరీష, మానస,అనిత తల్లిదండ్రులు హాజరయ్యారు మరియు విశ్వం టీం సూరజ్ సాగర్, కిశోర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొంగోడు అభ్యర్థి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా..

**తెలంగాణ పత్రిక/కొల్చారం/మండల**



పరిధిలోని కొంగోడు గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బందేల అనిల్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు వారు మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలని తెలిపారు అలాగే వారు గ్రామానికి చేసే అభివృద్ధి కార్యక్రమాల మెనూ తెలిపారు 1. పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు, 2. గ్రంథాలయం (స్థల సేకరరణ), 3. ప్రాథమిక వైద్య కేంద్రం (పల్లె దవఖాన), 4. మినరల్ వాటర్ ప్లాంట్, 5. ప్రతి వార్డులో CC కెమెరా ప్రొటెక్షన్, 6. హనుమాన్ టెంపుల్ ప్రస్తుతం మట్టి రోడ్డులో... CC రోడ్డు నిర్మాణం, 7. చెరువు దగ్గరలో ఉన్న ముస్లిం సోదరుల ఖబర్ స్తాన్ ప్రాంతంలో ఫెన్సింగ్ ఏర్పాటు., 8. అంబేద్కర్ మరియు చత్రపతి శివాజి విగ్రహాల ఏర్పాటుకి శ్రీకారం. 9. చర్చి సంబంధించిన కల్వరి గట్టు (సిలువ) స్థలంలో ఫెన్సింగ్ నిర్మాణం. 10. సోలార్ స్ట్రీట్ లైట్స్ మండల స్థాయిలో మన గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే నా ఎజెండా అని అన్నారు . మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వెయ్యాలని తెలిపారు.

## ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లోఎస్ టి పి ప్లాంట్ ఏర్పాటు

- పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**



అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రతిపాదించిన ఎస్టిపి ప్లాంటును ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ పరిధిలో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు కోసం నిర్దేశించిన స్థలాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వ్యయంతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నంబర్ పరిధిలోని 10 ఎకరాలలో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి గతంలో ప్రతిపాదనలు చేయడం జరిగిందని తెలిపారు. ఇదే సర్వే నెంబర్ లో 5 ఎకరాలు స్టేడియానికి, పది ఎకరాలు నవోదయ విద్యాలయానికి సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్ టి పి ప్లాంట్ ను స్టేడియానికి కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు చేశారని.. దీని మూలంగా స్థానిక కాలనీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు తనకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. స్టేడియానికి కేటాయించిన స్థలంలో కాకుండా కాలనీలకు దూరంగా కేటాయించిన పది ఎకరాలలోనే ప్లాంట్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆయన ఆదేశించారు. నూతన టెక్నాలజీతో ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దుర్వాసన తలెత్తకుండా ప్లాంటు పనులు కొనసాగుతాయని తెలిపారు. తాము ఎప్పుడూ ప్రజల పక్షమేనని.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## బీరంగూడ ప్రత్యేక డివిజన్‌తో మొత్తం నాలుగు డివిజన్‌లు ఏర్పాటు చేయాలి : అదెల్లి రవీందర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

అమీన్‌పూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కొత్త GHMC డివిజన్‌లు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ, బీజేపీ అధ్యక్షులు అనిల్ చారి ఆధ్వర్యంలో అమీన్‌పూర్ GHMC కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ మాట్లాడుతూ అమీన్‌పూర్ అసలు స్వరూపాన్ని దెబ్బతీసేలా గ్రామాన్ని ముక్కలుగా చేసి, కొన్ని ప్రాంతాలను దీప్తిశ్రీ నగర్, డీకే ఎన్‌క్లేవ్, సుల్తానపూర్‌లకు అన్యాయంగా కలిపివేశారని విమర్శించారు.వెంటనే తప్పుడు డివిజన్ ఏర్పాట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ముఖ్య డిమాండ్లు: 1.అమీన్‌పూర్ ఓటర్లను అమీన్‌పూర్ డివిజన్‌లోనే ఉంచాలి. 2.బీరంగూడకు ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలి. 3.కిష్టారెడ్డీపేట–సుల్తానపూర్‌ను కలిపి,అమీన్‌పూర్ మొత్తం జనాభా (1,30,000) ఆధారంగా 4 డివిజన్లు ఏర్పాటు చేయాలి. 4.పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లను కలుపుకుని జోనల్ కార్యాలయాన్ని అమీన్‌పూర్‌లో ఏర్పాటు



చేయాలి. ధర్నాలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, పట్టణ అధ్యక్షులు అనిల్ చారి, మండల అధ్యక్షులు ఈర్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆగరెడ్డి, కొత్త రమేష్, రమేష్ రెడ్డి, గోపాల్, లక్ష్మయ్య, రఘు, పటేల్ అనిల్, సుమన్, శ్రావణ్ తదితరులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్ అడవి క్రోధం: గిరిజన దేవుడి ఆక్రందన రియల్ ఎస్టేట్ మాఫియా పంజా

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ డిసెంబర్ 12 :

ఆదిలాబాద్ గగనంలో సాయం సంధ్యవేళ సూర్యుడు మునిగిపోతుంటే, దట్టమైన ఆకుపచ్చని కవ్వాల్ అడవి ఛాతీ చీలిపోతున్న శబ్దాలు వినిపిస్తున్నాయి. ఆ అలికిడి పులి గాండ్రింపు కాదు, గిరిజనుడి గొడ్డలి చప్పుడు అంతకన్నా కాదు. అది... వలసవాదుల పెట్టుబడి, రాజకీయ అండదండలు, మరియు నిస్సిగ్గు అవినీతి కలిసి సృష్టిస్తున్న విధ్వంసక ధ్వని. ఒకప్పుడు వన్యప్రాణులకు అభయమిచ్చి, ఆదివాసీల ఆకలిని తీర్చిన 'కవ్వాల్ టైగర్ రిజర్వ్' ఇప్పుడు కరిగిపోతున్న కలగా మిగిలింది. టైగర్ జోన్ తెరవెనుక 'రియల్' మహాస్కెచ్ పైకి ఇది పేద గిరిజనుల 'పోడు' ఆరాటంలా కనిపిస్తున్నా, లోపల నడుస్తున్నది వేల కోట్ల రియల్ ఎస్టేట్ దందా. అడవిలో అత్యంత సారవంతమైన, నీటి వనరులు ఉన్న ప్రాంతాలే లక్ష్యంగా ఈ మాఫియా పనిచేస్తోంది. మాస్టర్ మైండ్స్: భూమి లేని స్థానిక ఎస్సీలు, గిరిజనులను ఫ్రంట్‌లైన్‌లో ఉంచుతారు. వారికి ఆర్థిక సాయం చేసి, వారికి తెలియకుండానే 'పెట్టుబడిదారుల' కోసం చెట్లను నరికించి భూమిని చదును చేయిస్తారు. తమ పని పూర్తయ్యాక, ఆ భూమిని తెరవెనుక ఉన్న బడా రియల్టర్లు, వలస భూస్వాములు స్వాధీనం చేసుకుంటారు. నీటి వరం.. శాపంగా: కడెం కెనాల్ ప్రవాహం అడవికి జీవనాడి కావాల్సింది పోయి, నేడు ఆక్రమణదారులకు వరంగా మారింది. నీటి వసతి ఉండడంతో, కెనాల్‌కు ఆనుకుని ఉన్న అటవీ భూమిని వేగంగా వ్యవసాయ క్షేత్రాలుగా, ఆపై ఫామ్‌హౌస్‌లుగా మారుస్తున్నారు. ధరల పేట్రేగింపు: జన్నారం, కానాపూర్ మండలాల పరిధిలోని ఇంగనపల్లి, మురుమడుగు వంటి ప్రాంతాల్లో అటవీ భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సాగుకు అనువుగా మార్చిన ఎకరం భూమి రూ. 30 లక్షల వరకు అమ్ముడవుతుంటే, గుంట భూమి (121 గజాలు) కూడా రూ. 10 లక్షలు పలుకుతోంది. పట్టణాలకు దీటుగా ఉన్న ఈ ధరలే, ఈ దందా ఎంత పెద్దదో తెలుపుతున్నాయి. అస్తిత్వ సంక్షోభం: ఆదివాసీ వలసవాదులు కవ్వాల్ చుట్టూ ఉన్న ఏజెన్సీ ప్రాంతాల సాంస్కృతిక, సామాజిక రూపురేఖలను వలసలు పూర్తిగా మార్చేస్తున్నాయి. మహారాష్ట్ర




సరిహద్దుల నుండి వచ్చి స్థిరపడిన కొన్ని వర్గాల కారణంగా స్థానిక ఆదివాసుల (ముఖ్యంగా గోండులు, కోలాంలు) అస్తిత్వం తీవ్ర ముప్పులో పడింది. లంబాడీ 'ఎస్టీ' వివాదం: మహారాష్ట్రలో బీసీ కేటగిరీలో ఉన్న వలస లంబాడీలు, ఇక్కడ ఎస్టీ సర్టిఫికెట్లతో చలామణి అవుతున్నారు. వీరు ఆర్థికంగా బలంగా ఉండడం, రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు, రాజకీయ పదవులను దక్కించుకోవడంతో, వెనుకబడిన స్థానిక ఆదివాసులు అన్ని విధాలా నష్టపోతున్నారు. భూమి బదలాయింపు చట్రం: జన్నారం, దస్తురాబాద్ వంటి మండలాల్లో ఆదివాసులకు చెందిన భూములు అప్పుల పేరుతో, దొంగ పత్రాల ద్వారా వలసవాదుల చేతుల్లోకి మారుతున్నాయి. ఇదే స్థానికులకు, వలసదారులకు మధ్య తరచూ ఘర్షణలకు దారి తీస్తోంది. పోడు సమస్య కేవలం భూమి కోసమే కాదు, తరతరాలుగా తాము నమ్ముకున్న అడవిపై తమ హక్కుల కోసమనేది స్థానికుల ఆవేదన.

### రాజకీయ–అధికార యంత్రాంగం వైఫల్యం

అడవి విధ్వంసంలో రాజకీయ పార్టీల స్వార్థమే ప్రధాన భూమిక పోషిస్తోంది. ఓట్ల వేటలో పడి నాయకులు అడవికి ఉరి వేస్తున్నారు. 'పట్టాల' కోసం అడవికి ఉరి: "అడవిని నరికి కేసులు పెట్టుకుంటేనే రేపు వచ్చే ప్రభుత్వాలు మీకు పట్టాలు ఇస్తాయి" అనే ప్రమాదకరమైన నమ్మకాన్ని రాజకీయ నాయకులు ప్రజల్లోకి ఎక్కించారు. దీంతో భూమి అవసరం లేనివారు సైతం పట్టాల ఆశతో అడవిని నరికి, కేసుల పరంపరలో చిక్కుకుంటున్నారు. అవినీతి అగ్గి: కొత్త ప్రభుత్వం వచ్చాక అడవిపై దాడులు పెరిగాయని, అటవీ శాఖలో కొందరు అధికారులు ఎకరానికి రూ. 2 లక్షల వరకు లంచం తీసుకొని అక్రమాలను ప్రోత్సహిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఇక విద్యుత్ శాఖ అధికారులు కూడా పట్టాలు లేని భూములకు కరెంట్ కనెక్షన్లు ఇచ్చి ఆక్రమణలకు పరోక్షంగా 'చట్టబద్ధత' కల్పిస్తున్నారు. ఉద్యోగాల కుంభకోణం (2017 డీఎస్సీ): భూములే కాదు, ఆదివాసీల ఉద్యోగాలను కూడా కొల్లగొట్టారు. 2017 డీఎస్సీ నోటిఫికేషన్ లో ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ పాఠశాలల్లో 82 మంది నాన్-లోకల్స్‌కు ఎస్టీటీ పోస్టులు దక్కాయి. అప్పటి కలెక్టర్, ఐటీ మంత్రి కలిసి ఈ కుంభకోణానికి పాల్పడ్డారని, ఒక్క స్థానిక ఆదివాసీకి కూడా ఉద్యోగం రాలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

### అడవి బిడ్డల ఆవేదన – రేపటి పరిష్కారం

2006 నుండి 2025 వరకు తెలంగాణలో దాదాపు 10 లక్షల ఎకరాల అటవీ భూమి ఆక్రమణకు గురైంది. కవ్వాల్ టైగర్ జోన్ పేరుకే బోర్డులకే పరిమితమైంది. ఈ విధ్వంసం ఆపడానికి మొక్కుబడి చర్యలు సరిపోవు. స్థానిక మేధావులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్న శాశ్వత పరిష్కార మార్గాలు ఇవే: పై సమ్మక్క తరహా సమగ్ర సర్వే: రాష్ట్రవ్యాప్తంగా అటవీ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలి. భూమి నిజంగా పేదవాడి వద్ద ఉందా లేక రియల్టర్ల వద్ద ఉందా అని తేల్చాలి. ఒక కుటుంబానికి బతకడానికి అవసరమైన భూమిని మాత్రమే ఉంచి, మిగతా ఆక్రమిత భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి. ఎకో-టూరిజం ఆధారిత జీవనోపాధి: అడవిని నరకడం వల్ల వచ్చే ఆదాయం కంటే, అడవిని రక్షించడం ద్వారా వచ్చే ఆదాయం శాశ్వతం, ఎక్కువ అని స్థానికులకు నిరూపించాలి. వెదురు పరిశ్రమల ఏర్పాటు: కవ్వాల్ ప్రాంతంలో విస్తారంగా లభించే వెదురుతో ఫర్నిచర్, కళాఖండాలు తయారు చేసే పరిశ్రమలు నెలకొల్పాలి. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి కల్పించాలి. టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి: గుండాల వాటర్ ఫాల్స్, పెద్దయ్య గుట్ట వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చాలి. ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లను ఆధునీకరించి, వాటి నిర్వహణ బాధ్యతను వెదురు గుడిసెలు, రెస్టారెంట్ల రూపంలో స్థానిక గిరిజన యువతకు అప్పగించాలి. అడవిని నమ్ముకున్న ఆదివాసీలకు న్యాయం చేసి, అడవిని దోచుకుంటున్న మాఫియాను కఠినంగా శిక్షించాల్సిన చారిత్రక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. లేదంటే, కవ్వాల్ కేవలం మ్యాప్‌లలో ఉండే ఒక చారిత్రక ప్రదేశంగానే మిగిలిపోతుంది.

## నమ్మి ఓటేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోండి నీలం మధు ముదిరాజ్

– నూతన సర్పంచ్, వార్డ్ సభ్యులకు ఘన సన్మానం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులు ప్రజలు నమ్మి ఓటేసిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సూచించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ యువసేన అభ్యర్థిగా ఘన విజయం సాధించిన నూతన సర్పంచ్ కోర్వి రాణి సురేష్, కానుకుంట వార్డ్ సభ్యులు శుక్రవారం చిట్కుల్లోని క్యాంపు కార్యాలయంలో నీలం మధును కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ "కార్యకర్తల శ్రమతో గెలిచిన ఈ పంచాయతీ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల



నమ్మకానికి నిదర్శనం. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత మీపై ఉంది. ప్రజల కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు ఇస్తుంది. గ్రామాభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రతినిధులు నిబద్ధతతో పని చేయాలి" అని పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయాలని సూచించారు.



రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లవల్లి వార్డ్ సభ్యులు నర్సింలు స్వరూప, కానుకుంట వార్డ్ సభ్యులు పోతురాజు నవీన్, ఎల్లబోయిన ప్రేమ్ దాస్, ఎల్లబోయిన నాగరాజు, ఎర్రోల నరేష్ బాబు, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చా ఒక్క అవకాశం ఇవ్వండి

తెలంగాణ పత్రిక/కొల్చారం

గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చా ఒక్క అవకాశం ఇవ్వండి మండల పరిధిలోని జలాల్పూర్ తాండకు చెందినటువంటి లంబాడి బాబు అనే యువకుడు గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చా శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానంటూ యువకుడు తెలిపారు మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గెలిపించాలని తెలిపారు.



## రామకృష్ణ కాలనీ 8వ వార్డు మెంబర్ గా నన్ను గెలిపించండి

– వార్డు అభివృద్ధి నా లక్ష్యం.
– 8వ వార్డు అభ్యర్థి అసిఫ్ హబీబ్




(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి)డిసెంబర్–12

రామకృష్ణ కాలనీ గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి గా అసిఫ్ హబీబ్ పోటీ చేస్తున్నాడు. 8వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. అసిఫ్ హబీబ్ మాట్లాడుతూ వార్డు అభ్యర్థిగా నా హామీలు రోడ్ల సమస్యలు, మెయిన్ రోడ్డు నుండి ఉపజ్ఞ హెూమ్స్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం.వర్షా కాలంలో రోడ్లపై నీళ్ళు రాకుండా,నీళ్ళు నిల్వకుండా చూడటం,ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం,ప్రతి వీధిలో లైట్లు లేకుంటే ఏర్పాటు చేయటం,డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరచడం,ప్రతి వీధిని శుభ్రంగా ఉంచడం,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,ప్రజా సమస్య ధ్యేయంగా ముందు కు సాగుతానని,రామకృష్ణకాలనీ 8వవార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించండి. అసిఫ్ హబీబ్ అను నన్ను వార్డు అభ్యర్థిగా గౌను గుర్తుపై వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



తెలంగాణ పత్రిక ,సూర్యాపేట డిసెంబర్ 12

గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన భక్తలపురం సర్పంచ్ అభ్యర్థి నల్లపు శేషాలక్ష్మి రాంమూర్తి ని ప్రజలంతా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతూముల సురేష్ రావు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి చింతం వెంకటేశ్వర్లు, నెమ్మది ఉపేందర్, యాట ఉపేందర్, నెమ్మది పెద్దబాబు, నెమ్మది కృష్ణయ్య, నెమ్మది చినబాబు, పోకల సతీష్, చేరాల బ్రహ్మాచారి, బచ్చు నాగయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక



ఉప్పల్ భగాయత్‌లో గల కాలభైరవ స్వామి దేవాలయం లో 3వ వార్ష కోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఈ సందర్భంగా ఉప్పల్ మాట్లాడుతూ కాలభైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషం గా ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలుభగాయత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## సామంతుల గంగవ్వకు మద్దతు ప్రకటించిన సామాజికవేత్త తూడి లచ్చన్న

కొడిమ్యాల డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండలం లోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ పదవి కి పోటీ చేస్తున్న సామంతుల గంగవ్వ–అంజయ్యకు సామాజిక వేత్త తూడి లచ్చన్న మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఫుట్‌బాల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గంగవ్వను గెలిపించాలని కోరారు. ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. తరువాత సర్పంచ్ అభ్యర్థి గంగవ్వ మాట్లాడుతూ, "స్థానికంగా గ్రామంలోనే ఉంటూ ప్రధాన సమస్యలు పరిష్కరించడంతో పాటు గ్రామ సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తాను"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎం సి పి ఐ యు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బత్తిని కుమారస్వామి ఎన్నికల ప్రచారంలో....

**- పాల్గొన్న ఎం సి పి ఐ యు నాయకులు**



నర్సంపేట దుగ్గొండి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంనాచినపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎం సి పి ఐ(యు) సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామ్రేడ్ బత్తిని కుమార స్వామి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కుసుంబ బాబురావు, వంగల రాగ సుధా, కనకం సంధ్య, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్,సహాయ కార్యదర్శికొత్తకొండ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## డీ లిమిటేషన్ పై డిప్యూటీ కమిషనర్ రాజు తో చర్చించిన బిజెపి నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

జిహెచ్ఎంసి డీలిమిటేషన్‌లో భాగంగా ఉప్పల్ డివిజన్‌లోని పలు అంశాల పై ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజుతో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ శామీర్పేట్ ధర్మారెడ్డి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ డివిజన్ కోశాధికారి దువ్వల రమేశ్ పాల్గొన్నారు.

## ఇంటింటా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ప్రచారంలో విశేష స్పందన



దేవరుప్పుల, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

గడప గడపకు వెళ్తూ బిఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు. శుక్రవారం దేవరుప్పుల మండలం పెద్దమాడుర్ గ్రామంలో ఆయన ప్రచారంలో ఓటర్ల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించినందున స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కష్టాలు అన్ని ఇన్ని కావని, ఇప్పటికీ వరకు రైతు బరోసా కానీ, రైతు రుణమాఫీ కానీ, యూరియా తిప్పలు వంటివి అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. శుక్రవారం రోజున కోలుకొండ గ్రామంలో రైతులు యూరియా కోసం ఎరువుల షాపు వద్ద బారులు తీరారన్నారు. ఎన్నికల సమయంలో కూడా ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పెద్ద మాడుర్ గ్రామానికి కావాల్సిన వసతులు కల్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద మాడుర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏరాజ్ పల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపు పొందిన దాస్ గౌడ్

తెలంగాణ దినపత్రిక: డిసెంబర్.12 బోధన్ మండలం :



ఏరాజ్ పల్లి గ్రామ పంచాయితీ ఎన్నికలో దాస్ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు దాస్‌గౌడ్ మాట్లాడుతూ ఈ విజయనికి గ్రామ ప్రజలు ఓటు వేసి పూర్తి మద్దతు అందజేశారు అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ పై గ్రామ ప్రజలకు ఉన్న నమ్మకనికి ఇగెలుపు నిదర్శనం అని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అదేవిధంగా గ్రామ ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామములో నెలకొని ఉన్న అనేక సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో ముందు ఉంటానని అన్నారు. గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంమేనీ తెలియజేశారు. తమను గ్రామ పంచాయితీకి సేవచేసే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## పటాన్చెరులో డ్రైనేజీ సమస్యలపై కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటన

**- అధికారులకు తక్షణ పరిష్కార చర్యలపై ఆదేశాలు**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక





పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించేందుకు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గురువారం HMWS&SB DGM శివకుమార్, మేనేజర్ అరుణ్‌కుమార్‌తో కలిసి పర్యటించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన కార్పొరేటర్, అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాంతి నగర్, శ్రీనగర్ కాలనీల్లో నూతనంగా జరుగుతున్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనుల సమయంలో డ్రైనేజీ పైపులైన్ దెబ్బతినడంతో మురుగు నీరు రోడ్లపైకి చేరుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో రోడ్డు నిర్మాణ పనులను తక్షణం నిలిపివేసి, ముందుగా డ్రైనేజీ లైనును పునరుద్ధరించిన తరువాతే పనులు కొనసాగించాలని కార్పొరేటర్ స్పష్టం చేశారు. కాంట్రాక్టర్ కూడా దీనికి అంగీకరించాడు. తర్వాత JP కాలనీ,శ్రీరామ్ నగర్, చోట మసీదు ప్రాంతాలను పర్యటించిన కార్పొరేటర్, ఇక్కడ పైపులైన్ల లీకేజీల వల్ల మురుగు నీరు రోడ్ల పై ప్రవహిస్తున్నట్లు గుర్తించారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించేలా పూడికతీత చేపట్టాలని HMWS అధికారులను ఆదేశించారు. తిమ్మక్క చెరువు, శిశుమందిర్ కాలనీల్లో కూడా డ్రైనేజీ లీకేజీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ తెలిపారు. వెంటనే మరమ్మతులు చేసి సమస్యలను నివారించాలిని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ పర్యటనతో డివిజన్ పరిధిలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం కానున్నాయి.

## గీతంలో 'రక్షణ సాంకేతికతలో పురోగతి' పై చర్చాగోష్ఠి

**- ఈ నెల 18-19 తేదీలలో నిర్వహణ**

**- ముఖ్య అతిథిగా ఐఐటీహెచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈనెల 18-19 తేదీలలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకురాలు (కన్వీనర్) ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

GITAM
DEEMED TO BE UNIVERSITY

అంతరిక్ష శాస్త్రం,రక్షణ సాంకేతిక పరిజ్ఞానాలలో ఉద్భవిస్తున్న ధోరణులు, ఆవిష్కణలు, సహకార అవకాశాలను చర్చించడానికి నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రొఫెసర్ ప్రీతి వివరించారు. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-పరిశ్రమ-విద్యా సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి తదితరులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. ఈ సెమినార్ ను ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ సమన్వయం చేస్తారని కన్వీనర్ తెలిపారు.

## యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే - 2025ను పురస్కరించుకొని ఈ రోజు సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు

**- ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు**

సంగారెడ్డి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....





ఈ సందర్భంగా సౌజన్య గారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆర్థిక భారము లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా యూనివర్సల్ హెల్త్ కవరేజ్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, బీమా పథకాలు, ఎమర్జెన్సీ సేవల గురించి ప్రజలకు అవగాహన పెంచడం ముఖ్యమని వివరించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలు సమానంగా వైద్య సేవలు పొందేలా ప్రభుత్వ చర్యలపై చట్టపరమైన అవగాహన అవసరమని తెలిపారు. తల్లి-శిశు ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్యం, దివ్యాంగులకు ప్రత్యేక వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, చిన్న చిన్న వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అరోజ్యశ్రీ, ఉచిత పరీక్షలు, 104/108 వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ద్వారా పేద మరియు అర్హులైన రోగులకు చట్టపరమైన మార్గనిర్దేశం అందిస్తామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో సమానత్వం, రోగి గౌరవం, మరియు అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ర్యాలీ

**- ఐదేళ్లు అండగా ఉంటా, బ్యాట్ గుర్తుకు ఓటెయ్యండి పిడుగు ప్రభాకర్ రెడ్డి**

కొడిమ్యాల డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి పిడుగు ప్రభాకర్ రెడ్డి ప్రచారం ముగింపు దశకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు పలు హామీలిచ్చారు. గెలిచిన తర్వాత బాధ్యతాయుతమైన పాలన అందిస్తూ, రాబోయే ఐదేళ్లు ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథకాల అమలు, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ పనులు చేపడతాను.మైసమ్మ చెరువు వద్ద గంగమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు ఏర్పాట్లు చేస్తాను.చిలుక వాగు కాలువ ప్రక్షాళన, ఆర్టీసీ బస్సులు అంగడి బజారు మీదుగా వెళ్లేలా కృషి చేస్తానని తెలిపారు. గతంలో చేసిన అభివృద్ధి పనులు. 2013 నుండి 2018 వరకు తాను సర్పంచిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులను ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం కట్టించడం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు షాప్ షటర్లు ఏర్పాటుచేయించాను, మహిళలకు బతుకమ్మ తిప్పను ఏర్పాటు చేయడం జరిగింది. మెయిన్ రోడ్డు వెడల్పు చాలా ఇబ్బందికరంగా ఉన్న మెయిన్ రోడ్డును ఇంటి యజమానులను ఒప్పించి వెడల్పు చేశారు. దీని వల్ల షెట్టర్ కిరాయిలు రూ.1,000 నుండి రూ. 10,000 వరకు పెరిగి, ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరిందని ఆయన వివరించారు. ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని నమ్ముతున్న గ్రామస్తులు, స్వచ్ఛందంగా ఆయనకు కేటాయించిన 'బ్యాట్' గుర్తుకు ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు యువకులు వివిధ సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిలిండర్ గ్యాస్ లీకై పూరి గుడిసె దగ్ధం కుటుంబంకు తప్పిన ప్రాణాపాయం

**- ప్రమాద ఘటనలో కాలిపోయిన వంట సామాగ్రి,బట్టలు**

**- నిరాశ్రయులైన పేద కుటుంబం**

నార్సింగి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని మానపల్లి రవి అనే ఇంటిలో శుకవారం సిలిండర్ గ్యాస్ లీక్ అయి పూరిగుడిసె దగ్ధమైంది. బాధితుడు రవి గ్రామస్తుల కథనం ప్రకారం నిరుపేద అయిన మానపల్లి రవిభార్య కుమారుడు గ్రామంలో పూరి గుడిసెలో నివాసముంటున్నాడు. మానపల్లి రవి ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ ఉంటాడు.శుక్రవారం తెల్లవారుజామున సుమారు 6 గంటల మానపల్లి రవి భార్య జ్యోతి ఆమె కుమారుడు శివతో కలిసి పూరి గుడిసెలో వంట చేస్తుండగా అకస్మాత్తుగా సిలిండర్ గ్యాస్ నుంచి పైపు ఊడి బయటకు మంటలు లేచాయి. ప్రమాదాన్ని గమనించిన భార్య జ్యోతితో కలిసి కుటుంబం అకస్మాత్తుగా గుడిసె లో నుంచి బయటికి రావడంతో ఆ కుటుంబం ప్రాణాపాయం తప్పినట్లయింది. గ్యాస్ లీక్ అయిన సంఘటన గురించి జ్యోతి గట్టిగా అరవడంతో హుటాహుటిన చుట్టుపక్కల వారు వచ్చి అగ్నిమాపక సిబ్బందికి తెలుపగా అప్పటికే గ్యాస్ లీక్ అయిన సమయంలో గుడిసె అంటు కోవడంతో మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పి వేయడం జరిగినది. ఈ ఘటనలో మానేపల్లి రవి ఇంటిలోని రెండు లక్షల 20 వేల రూపాయల నగదు,ఆరు తులంల బంగారం, వంట సామాగ్రి, బియ్యం ,బట్టలు కాలి పోయాయి బాధితులు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రవి అతడి భార్య జ్యోతి వేడుకున్నారు.

# సర్పంచ్ అభ్యర్థి నాగలక్ష్మి రాజు కి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

- యూరియా బస్తా ఇచ్చే దిక్కులేదు నీ ప్రభుత్వంలో అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే ఏం చేస్తాడు....
- ప్రతిపక్ష పార్టీకి భయపడి స్థానిక ఎన్నికల కోసం ఐదు కోట్లు ఖర్చు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రచారానికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే దొంతి.....
- బి ఆర్ ఎస్ హయాంలో రేకంపల్లికి 45 లక్షల సిసి రోడ్లకు మంజూరు చేయించాను......
- హనుమాన్ టెంపుల్ నుండి నాచినపల్లి వరకు 2కోట్ల 76 లక్షల రూపాయలతో మంజూరు.....
- 25 లక్షల రూపాయలతో వివో బిల్డింగ్ మంజూరు.....
- ఊరు చివర నుండి తిమ్మంపేట వరకు బీటీ రోడ్డు మంజూరు....
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక





దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇసంపల్లి నాగలక్ష్మి రాజుకు మద్దతుగా ప్రచారం నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా బస్తా ఇచ్చే దిక్కులేదు నీ ప్రభుత్వంలో అధికార పార్టీ గెలిస్తే రేకంపల్లికి ఏం చేస్తావ్ అని దుయ్యబట్టారు,ఎమ్మెల్యే మాధవరెడ్డి అభివృద్ధి జరగలేదని అంటున్నావు కదా రేకంపల్లి కి నువ్వు ఏటు నుంచి వచ్చిన అది బిఆర్ఎస్ హయంలోనే వేసిన గులాబీ రోడేనని ఎద్దేవ చేశారు, దుగ్గొండి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని పార్టీ బలాన్ని చూసి భయపడి నర్సపేట నియోజకవర్గనికి ఐదు కోట్ల ప్రభుత్వ నిధులను ఖర్చు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రచారానికి తీసుకువచ్చి వార్డు సభ్యులు సర్పంచ్ల ఎన్నికలలో నిసిగ్గుగా ప్రచారం చేపించిన నియోజక వర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మండిపడ్డారు.. రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేసిన అభివృద్ధి ఏమైనా ఉంటే ప్రజలను ఓట్లు అడగాలి, లేదు అంటే అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే బహిరంగంగా ప్రచారం చేయాలని ప్రేరేపించారు.. రైతులను నిరుద్యోగులను వృద్ధులను యువకులను విద్యార్థులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఓడించాలని అన్నారు.. ఈ సందర్భంగా నర్సంపేట మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి మాట్లాడుతూ రేకంపల్లికి 45 లక్షల నిధులతో సిసి రోడ్లు మంజూరు అయినాయని, 2కోట్ల76లక్షల రూపాయలతో రేకంపల్లి హనుమాన్ టెంపుల్ నుండి నాచిన పల్లి వరకు మంజూరు, ఈ గ్రామంలో 36 మైన సంఘాలు ఉన్నాయి మహిళలు అక్కడ ఇక్కడ ఎందుకు వాళ్లకు తడుస్తూ సమావేశాలు పెడుతున్నారని వివో బిల్డింగ్ 20 లక్షల రూపాయలతో మంజూరు చేసిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి దని కొనియాడారు, 78 సంవత్సరాలు స్వతంత్రం వచ్చి అందులో 50 సంవత్సరాలు పరిపాలన చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఏందో చేసిందని ప్రశ్నించారు, కెసిఆర్ తెలంగాణ తెచ్చిన తర్వాత కెసిఆర్ 10ఏళ్లలో చేసి చూపించినటువంటి అభివృద్ధి ఏంటో కళ్ళుంటే కనబడతాయి మనసుంటే అర్థం చేసు కోవచ్చుని దివ్య బట్టారు. ఇందిరమ్మ ఇల్లు కావాలంటే కాంగ్రెస్ కండువా తప్పుకోవాలని సీఎం రిలీఫ్ ఫండ్ కావాలన్నా పార్టీలో చేరాలని అంటున్న అంటున్నారని కార్యకర్తలు చెప్తున్నారని అన్నారు, బిఆర్ఎస్‌లో లబ్ధి పొంది కాంగ్రెస్లో విమర్శలు చేస్తున్న నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆరోజు తేర్చుకున్న కళ్ళు ఈరోజు మూసుకున్నాయని మండి పడ్డారు. అలాగే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బలపరిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థి ఇసంపల్లి నాగలక్ష్మి రాజు ని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగేందర్ ,మాజీ ఎంపీటీసీ రంపిస సోనీ రతన్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు నీరటి మురళి,క్లస్టర్ బాధ్యులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# శేరిలింగంపల్లి నియోజకవర్గం లో వార్డుల విభజనను అభ్యంతరం వ్యక్తం చేసిన బీ.ఆర్. ఎస్ పార్టీ

- వార్డుల విభజన తప్పుల తడకగా ఉంది.
- ప్రభుత్వానికి అనుకూలంగా విచ్చలవిడిగా డివిజన్లను ఏర్పాటు చేస్తున్నారు.
- ప్రతిపక్ష పార్టీ లకు డివిజన్ మాప్ లను కూడా ఇవ్వటం లేదు.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 12.




డివిజన్ మాప్ లను లేకుండా చూడకుండా అభ్యంతరాలను ఎలా వ్యక్తం చేస్తారు. నేషనల్ హైవేలను విడిచి పెట్టి చిన్న చిన్న మురికి కాలువలను హద్దులుగా నిర్ణయించారు. ఒకే కాలనీని రెండు డివిజన్లుగా చిలుస్తున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు మాత్రమే డివిజన్ మాప్ లను ఇస్తున్నారు. ప్రతిపక్షాలకు మరియు ప్రజలకు ఇవ్వటం లేదు. ఒక డివిజన్ పెద్దగా,ఒక డివిజన్ చిన్నగా తప్పుల తడకగా ఏర్పాటు చేస్తున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అనుకూలంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ప్రజల నుండి పిర్యాదులు స్వీకరిస్తున్నాం అంటున్నారు,కానీ ప్రజలకు డివిజన్ మాప్ లను అందించడం లేదు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్‌ని కలిసి అబ్యంతరం వ్యక్తం చేస్తూ పిర్యాదు చేసిన బీఆర్.ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,వాలా హరీష్, రోజా, శ్రీనివాస్ రావు, రామకృష్ణ గౌడ్,కిరణ్ యాదవ్, అల్లావుద్దీన్, గౌస్, బాలరాజు, సంతోష్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు మరియు మూడో విడత ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఐ సర్పంచి మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి

- చిలుకూరు మండల కేంద్రంలో దొడ్డ కుటుంబానిది అసమాన త్యాగాల చరిత
- సర్పంచిగా దొడ్డ మణి రమేష్ ను గెలిపించండి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధనుంజయ నాయుడు.

చిలుకూరు డిసెంబర్ 12: ( తెలంగాణ పత్రిక )






సూర్యాపేట జిల్లాలో ఈనెల 14 మరియు 17 తేదీలలో జరగనున్న రెండో విడత మరియు మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న సిపిఐ పార్టీ సర్పంచి అభ్యర్థులను మరియు వార్డ్ మెంబర్లను సిపిఐ మిత్రపక్షాల అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మరియు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు వారు చిలుకూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో పాల్గొని ప్రసంగిస్తూ. సూర్యాపేట జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం ఉన్నదని దొడ్డ నరసయ్య బొమ్మగాని ధర్మభిక్షం భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం దేవులపల్లి వెంకటేశ్వర రావు ఉప్పల మాల్సూర్,దొడ్డ నారాయణ రావు చింతలపూడి రాములు లాంటి మహోన్నత చరిత్ర కల నాయకులు జన్మించారని అలాగే చిలుకూరుకు విశిష్ట స్థానం ఉన్నదని అష్టమాంధ్ర మహాసభకు ఆతిధ్యమిచ్చిన ఈ నేలపై ఎర్రజెండా ఎగరాలంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలలోని అభ్యుదయవాదులు నిరుపేదలు ప్రజాస్వామ్యవాదులు ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు యువజనలు కార్మికులు కర్షకులు మహిళలు రైతులు వ్యవసాయ కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సిపిఐ పార్టీ అభ్యర్థి దొడ్డా మణి రమేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. చిలుకూరు తో పాటు జెర్రిపోతుల గూడెం నారాయణపురం చింతలపాలెం శాంతినగర్ అల్వాల పురం రంగాపురం గానుగ బండ వరదాపురం గ్రామాలలో సిపిఐ పార్టీ అభ్యర్థులు సర్పంచ్ లుగా పోటీ చేశారని అలాగే అనేక గ్రామాల్లో వార్డు మెంబర్లుగా ఉప సర్పంచ్ లు గా పోటీ చేస్తున్నారు అని ఆయా గ్రామాలలో సిపిఐ మిత్ర పక్షాలను కూడా అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచి అభ్యర్థి దొడ్డ మణి రమేష్ సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు సాయబెల్లి, సిలివేరు ఆంజనేయులు గీత పరివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ కోటయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డ వెంకటయ్య బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు కస్తూరి సైదులు ఎస్కే హుస్సేన్ శ్రీకాకుళం బ్రహ్మం కాటూరి అంకులు బాలబోయిన రాంబాబు సోపాల కవిత దొడ్డ నాగేశ్వరరావు సిరాపురపు శ్రీనివాస్, పాల్గొన్నారు,

# ఎన్నికల ముగింపు ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండలంలోని రెండవ దశ సర్పంచ్ ఎన్నికల ముగింపు ప్రచార సభలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. నా గ్రామం నల్లబెల్లి మండల కేంద్రాన్ని సంపూర్ణంగా అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధి పనులు చేపట్టాను అందులో 90శాతం పనులు పూర్తిచేశాను, ఇంకా కావలిసిన అబివృద్ధి కోసం 5 కోట్ల నిధులను మంజూరు. చేసి నిల్వ ఉంచాను....ప్రస్తుత ఎమ్మెల్యే అసమర్థత వలన నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సరిపడా నిధులు ఉన్నవి రెండు సంవత్సరాలుగా పనులు ఆపి నిధులు రద్దు చేసింది.నల్లబెల్లి గ్రామా అభివృద్ధికి రూపాయి కూడా ఇవ్వని,కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటువెయ్యాలి. నీ సొంత గ్రామం ఆమినాబాద్ ను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశాను..సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా అధికార కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుంది. అధికారం,పోలీస్ లను అడ్డుపెట్టుకొని గ్రామాలలో ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నది. రైతులకు యూరియా బస్తా ఇవ్వలేని ఆసమర్ధులకు ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలి..ఐదు కోట్ల ప్రభుత్వ సొమ్ముతో ముఖ్యమంత్రిని నర్సంపేటకు పిలిచి వార్డు,సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించినారూ..గ్రామాల అభివృద్ధి గురించి కానీ,రద్దు చేసిన నిధుల గురించి గాని ముఖ్యమంత్రి ఒక్క మాటకూడా మాట్లాడలేదు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, మండల పార్టీ అధ్యక్షుడు, పాక్స్ ఛైర్మెన్,మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓబీసీ రిజర్వేషన్లపై ప్రైవేట్ బిల్లుకు మద్దతు ఇవ్వండి

- ఎన్డీఏ ఇండియా కూటమి ఎంపీలకు విజ్ఞప్తి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

ఓ బి సి రిజర్వేషన్ల సాధనలో భాగంగా టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రామచంద్ర రాజ్యసభలో ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లుకు మద్దతుగా ఇండియా కూటమి ఎన్ డి ఏ ఎంపీలను కలిసి ప్రవేటు బిల్లుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ తో పాటు మనోజ్ గౌడ్ కోమటిపల్లి రాజేందర్ నర్సింగోజు శ్రీనివాస్ లు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు ఓబీసీ రిజర్వేషన్ల సాధన లో భాగంగా శుక్రవారం న్యూఢిల్లీలో పలువురు పార్లమెంటు సభ్యులను కలిసిన వారిలో గడ్డం వంశీకృష్ణ ఆర్య కృష్ణయ్య అంబికా లక్ష్మీనారాయణ వీర మస్తాన్రావు వద్దిరాజు రామచంద్రరాజు పార్థసారథి పాక సత్యనారాయణ నాగరాజులను కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో చట్టం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు దేశ జనాభాలో 80 కోట్ల పై పడగలిగిన 80 కోట్ల పైబడి ఓబీసీ జనాభాకు మంత్రిత్వ శాఖ లేకపోవడం సోషనీయమని వారు పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వంలో ఓబీసీలకు మంత్రిత్వ శాఖ ఆవశ్యకతపై పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్ల సాధనలో 42 శాతం అమలు కాకపోవడం పై కలత చెంది సాయి ఈశ్వర చారి ఆత్మ బలిదానాన్ని పార్లమెంటు సభ్యులకు వివరించినట్లు తెలిపారు పార్లమెంటు సభ్యులు సహకరిస్తే దేశంలో ఓబీసీ ఉద్యమం ఉధృతంగా మారి మరో సంపూర్ణ బీసీ విప్లవం రానున్నదని పార్లమెంటు సభ్యులు వివరించినట్లు తాడూరి శ్రీమన్నారాయణ తెలిపారు.

## కస్టమర్ల నమ్మకాన్ని చూరగొన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

- వార్షికోత్సవ వేడుకలో మేనేజర్ అరుణ్.



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి కేంద్రంలో బ్రాంచి స్థాపించిన అనతికాలంలోనే కస్టమర్ల నమ్మకాన్ని చూరగొన్నామని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పెద్దపల్లి బ్రాంచి మేనేజర్ కొటపట్ల అరుణ్ అన్నారు. శుక్రవారం బ్రాంచి మొదటి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసిన ఆయన మాట్లాడుతూ, బ్రిటీష్ పాలకులను ఎదురించి వ్యవస్థాపకులు సోరబ్జి పోచఖానావాలా 1911లో దేశంలో స్థాపించిన మొట్ట మొదటి స్వదేశీ బ్యాంకుగా నిలిచి కోట్లాదిమంది భారతీయులకు బ్యాంకు సేవలు విస్తరించాయన్నారు. తమవద్ద సేవింగ్స్, కరెంటు అకౌంట్లు కలిగిన కస్టమర్లకు నాణ్యమైన సేవలందిస్తున్నామని స్పష్టం చేశారు. అతితక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలపై రుణాలు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రజలు సెంట్రల్ బ్యాంకు సేవలను అందిపుచ్చుకోవాలని అరుణ్ కోరారు. వేడుకల్లో బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్, పట్టణానికి చెందిన ప్రముఖులు వేముల రాంమూర్తి, నార్ల ప్రకాష్, దేవేందర్ సింగ్, రాజగట్టు, రాజ్ కుమార్, వంగల రవీందర్, సిబ్బంది తొర్లికొండ వినయ్, కత్తి చైతన్య, సజ్జనపు సతీష్, గాజర్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి కమిషనర్ జి రాజును కలిసిన ఉప్పల్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక



డిలిమిటెషన్‌లో భాగంగా కొత్తగా ప్రకటించిన ఉప్పల్ సర్కిల్ డివిజన్‌లో భౌగోళికంగా ఉన్న పాత ఉప్పల్ పేరును 24వ బీరప్ప గడ్డ డివిజన్‌గా ప్రకటించదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యంతరం తెలియజేయడం జరిగింది. ఉప్పల్ ఆస్తిత్వని ప్రశ్నార్థకం చేస్తూ ఉప్పల్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఉప్పల్ ప్రజల మనోభావాలకు అనుకూలం గా ప్రజల అభీష్టం మేరకు ఏదైతే ఉప్పల్ పట్టణంలో దానిని ఉప్పల్ డివిజన్‌గా ప్రకటించాలని ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో అభ్యంతర సూచన పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

## రామరాజుపల్లిలో పల్లా సుందర్ రాంరెడ్డి ఇంటింటి ప్రచారం



**దేవరుప్పుల, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక):**
మండలంలోని రామరాజుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బోయిని మహేందర్ తో పాటుగ్రామంలో వార్డ్ సభ్యులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. ఓట్లు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దలను నిలదీయాలన్నారు. ఆరు గ్యారంటీలు, 420హామీలను ఎందుకు అమలుపరచలేదని ప్రశ్నించాలన్నారు. అదేవిధంగా రైతులకు జరుగుతున్న యూరియా కొరతపై నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కూడా ప్రభుత్వం యూరియా సరఫరా చేయలేక విఫలమైందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే అష్ట కష్టాల పాలు కావాల్సిందేనని, బిఆర్ఎస్ కు ఓట్లు వేస్తే ఎలాంటి కష్టాలు ఉండవని ఆయన అన్నారు. బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు, ముఖ్య నాయకులు,యూత్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## కోటగిరి గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం పొందిన బర్ల మధుకర్

**తెలంగాణ దినపత్రిక: డిసెంబర్.12 కోటగిరి మండలం:**



తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికలో కోటగిరి గ్రామ పంచాయితీ స్థానం పై బర్ల మధుకర్ 5200.భారీ మెజార్టీ ఓట్లతో గ్రామ సర్పంచ్‌గా ప్రజలు గెలిపించారు. సర్పంచ్ ఎన్నికలో బరిలో అభ్యర్థుల.మధ్య ఉత్కంఠ పోటి ఉండగా బర్ల మధుకర్ సర్పంచ్ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు గ్రామ అభివృద్ధికి సరైన మార్గంలో సేవ చేస్తూనే ఉంటానని, గ్రామ పెద్దల ప్రజల సహకారంతో ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సక్రమంగా వినియోగించి గ్రామా అభివృద్ధి బాటనే ప్రధాని లక్ష్యంగా పని చేస్తానని ఓటు వేసిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిబంధనలు పక్కన పెట్టి తరలిస్తున్నారు మట్టి



**రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక):**
రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ ప్రధాన కూడలిలో శుక్రవారం మధ్యాహ్నం నిబంధనల ప్రకారం రాత్రిపూట మాత్రమే తరలించాల్సిన మట్టిని మధ్యాహ్నం నుండే జాతీయ రహదారి గుండా ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా తరలించారు.మట్టిపై టార్పాలిన్ కవర్ కప్పాలన్న నిబంధన కూడా పాటించలేదు.కనుచూపు మేరలోనే ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఉండడం గమనార్హం.ట్రాఫిక్ సిబ్బంది చూస్తుండగానే మట్టిని నిబంధనల కు విరుద్ధంగా తరలిస్తున్నారు.అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే విధంగా నడుస్తున్న మట్టి సరఫరాను ఆపాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గర్భిణీ మహిళా కు రక్తదానం చేసిన రాఘవేంద్ర

**కామారెడ్డి, డిసెంబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనితఅనే గర్భిణీ మహిళాకు అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితినీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన కామా రెడ్డి పట్టణానికి చెందిన రాఘవేంద్ర సహకారంతో వారికీ కావాల్సిన బి పాజిటి ప్రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్పంచులు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి

**– నూతన సర్పంచ్ లను సన్మానించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**





కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీకి చెందిన 18 మంది సర్పంచులు గెలవగా సర్పంచుల తో పాటువార్డు మెంబర్లనుస్థానిక ఎమ్మెల్యే శాల్వాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సర్పంచులు గ్రామములో వీధిలైట్లు, శానిటేషన్, గ్రామస్తులకు త్రాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి అన్నారు. గెలిచిన 18 మంది కాంగ్రెస్ సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ సర్పంచుల గెలుపు వెనుక పార్టీ నాయకులు కార్యకర్తల సమిష్టి కృషి మరువలేనిది అని అన్నారు. రెండవసారి సర్పంచులుగా గెలిచిన వాళ్లను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను సర్పంచులు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకుపోవాలి అన్నారు. సర్పంచులు బాధ్యతగా పనిచేస్తూ గ్రామస్తుల మన్నలను పొందాలి అన్నారు. సేవాగుణంతో పని చేసే వారికి ప్రజల గుర్తింపు ఉంటుంది అన్నారు. పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరు నా కుటుంబ సభ్యులేనని, గ్రామ పాలనలో మీసేవ వెలకట్టలేనిదని, మీతో పాటు నేను గ్రామాల ప్రగతి లక్ష్యంగా నిరంతరం పని చేస్తాము అన్నారు. నాకు పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజలతో మమేకమై ఉంటాను అన్నారు. నేను 32 ఏళ్ల క్రితం రాజకీయంలోకి వచ్చినప్పుడు ఎలా ఉన్నానని ఇప్పుడు కూడా అలాగే ఉన్నానని , మీ ఆలోచన బట్టి ప్రజల్లో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేణ సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ పై వైద్యాధికారులకు శిక్షణ

**జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక):**





జిల్లాలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న హ్యూమన్ పాపిలోమా వ్యాక్సినేషన్ కార్యక్రమం యొక్క శిక్షణ శిబిరం వైద్యాధికారులు మరియు ఫార్మసీ ఆఫీసర్ల శిక్షణ తో శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ హెచ్ పీ వీ వాక్సినేషన్ యొక్క పబ్లిక్ హెల్త్ ప్రాముఖ్యత గురించి ప్రజలకు విపులంగా వివరించాలని తెలిపారు. ప్రజారోగ్యం దృష్ట్యా హెచ్ పీ వీ వాక్సినేషన్ ఎందుకు అత్యంత కీలకమో వివరించారు. ముఖ్యంగా 14 సంవత్సరాల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ ప్రివెన్షన్, హెచ్ పి వి వల్ల వచ్చే ప్రీ క్యాన్సర్స్ లీసన్స్ నియంత్రణ, భవిష్యత్తులో మహిళల ఆరోగ్య భద్రత, చికిత్స వ్యయ భారాన్ని తగ్గించడం, మరియు దేశంలో సర్వైకల్ క్యాన్సర్ ద్వారా వచ్చే మరణాలను తగ్గించే కీలకమైన పబ్లిక్ హెల్త్ ఇంటర్వెన్షన్ అని తెలియచేశారు. సమాజంలో అవగాహన, ఎర్లీ వాక్సినేషన్, మరియు తల్లిదండ్రుల పాత్ర అత్యవసరమని పేర్కొన్నారు. తదుపరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్ హెచ్ పి వి వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ గురించి ముఖ్య విషయాలను వివరించారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వల్ల వచ్చే సర్వైకల్ క్యాన్సర్, జననేంద్రియాలపై పులిపిర్లు, మరియు ఇతర హెచ్ పీ వీ క్యాన్సర్లు పై వ్యాక్సిన్ ఇచ్చే రక్షణను వివరించారు. 14 సంవత్సరాల బాలికలకు సింగిల్ డోస్ షెడ్యూల్, కోల్డ్ చైన్ మెయింటెనెన్స్, డ్యూ లిస్ట్ నిర్వహించడం ద్వారా, ఏ ఈ ఎఫ్ ఐ నిర్వహణ, మైక్రో ప్లానింగ్, మరియు 100% ప్రగతి సాధించడానికి సమన్వయ చర్యలను వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ఆరోగ్య సిబ్బంది కలిసి పనిచేస్తే ఈ హెచ్ పి వి క్యాంపెయిన్ ను పూర్తిగా విజయవంతం చేయవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు14 రోజులు ఇంటింటి సర్వే చేసి శరీరంపై స్పర్శ లేనీ ఎర్రనీ రాగి రంగు, గోధుమ రంగు మచ్చలు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేయవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్, వైద్యాధికారులు ఫార్మసీ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మానం చేసిన షబ్బీర్ అలీ

**కామారెడ్డి, డిసెంబర్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని భారీ ర్యాలీగా స్వాగతం పలికిన నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులను అభినందిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనీ భారీ ర్యాలీ ఇందిరా గాంధీ చౌరస్తా నుండి కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకుంది. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు శ్రీ షబ్బీర్ అలీ గారు ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులను పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ. “గ్రామస్థులు మీపై ఉంచిన విశ్వాసం ఎంతో గొప్పది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టి, పారదర్శకంగా గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలి. పంచాయతీ స్థాయిలో సమర్థవంతమైన పాలనే రాష్ట్ర అభివృద్ధికి పునాది,” అని అన్నారు. నూతన సర్పంచులు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ శుభ్రమైన పాలన పారదర్శకత, గ్రామ అవసరాల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యువత కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమలాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ వార్డు అభ్యర్థుల ప్రభంజనం

**– ఉప సర్పంచ్ గా ఎన్నికైన పుల్ల శ్రీనివాస్**

**– గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం**

**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 12)**





కమలాపూర్ గ్రామపంచాయతీ లో మొత్తం 16 వార్డులకు గాను ఎనిమిది వార్డులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝన్సీ రాణి రవీందర్ గారు మాట్లాడుతూ కమలాపూర్ మండలం స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో మా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరు గురు సర్పంచ్ లు మరియు అధికసంఖ్యలో వార్డు మెంబెర్స్ గెలుపొందడం జరిగింది రానున్న రోజుల్లో కమలాపూర్ మండల పరిషత్ ఎన్నికల లో అన్ని స్థానలు కాంగ్రెస్ పార్టీ నె గెలుపొందుతుంది అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కమలాపూర్ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నాము ప్రజల మమల్ని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాల్లో రానున్న రోజుల్లో జరిగే ఎటువంటి ఎలక్షన్లు ప్రజలు మమల్ని ఆశీర్వదిస్తారని కోరడమైనది. కమలాపూర్ గ్రామ పంచాయితీ ఉపసర్పంచిగా ఎన్నికైనటువంటి పుల్ల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కమలాపూర్ గ్రామం లో జరిగినటువంటి స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో 16 వార్డు మెంబర్ల గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డు అభ్యర్థుల నుండి 8 స్థానాలు కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు విజయం చేకూరడం జరిగింది.నాకు ఉపసర్పంచిగా అవకాశం ఇచ్చిన వార్డు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు వారికీ ధన్యవాదాలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎక్స్ ఎం పి పి మాట్ల రమేష్ మాజీ ఎంపిటిసి డాక్టర్ మౌటం కుమారస్వామి, మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు శనిగరపు రమేష్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి ఆడెపు శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేరాల రోహిత్,వంశీధర్ రావు,మౌటం రమేష్,పుల్ల శోభన్,గంధసిరి అనిల్, పుల్ల ఐలయ్య ,గాంధసిరి పల్లవి, మౌటం నాగరాజు, జన్ను స్వప్న, సఫియా, తదితరులు పాల్గొన్నారు.

# కోవర్టులున్నారు జరభద్రం అన్నో!

**-గ్రామాల్లో ఊపందుకున్న పంచాయతీ ప్రచారం**
**-షో నాయకుల విషపు వల.. ఓట్ల కోసం అభ్యర్థుల తిప్పలు**
**-పక్కనే ఉండి పాతరేస్తున్న కోవర్టులు..!**

ఓదెల డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం గ్రా మాల్లో అగ్గి రాజేస్తోంది. ఓదెల మండలంలోని 22 గ్రామపంచాయ తీల్లో సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులకు గెలుపు కంటే కోవర్టుల భయంతోనే వెన్నులో వణుకు పుడుతోంది. అభ్యర్థుల వ్యూహాలు, ప్రణాళి కలు, అత్యంత గోప్యమైన ఖర్చుల వివరాలు సైతం వెంట తిరుగుతున్న కోవర్టు గ్రూపుల ద్వారా ప్రత్యర్థి వర్గాలకు లీక్ అవుతున్నాయి. తమ నీడను కూడా నమ్మలేని నిస్సాహాయ స్థితిలో అభ్యర్థులు కొట్టుమిట్టాడుతు న్నారు. తమను ఓడించేందుకు



తమ పక్కనే ఉండి రహస్యంగా పనిచేస్తు న్న ఈ అంతర్గత శక్తుల గురించి పల్లెల్లో పెద్ద చర్చే నడుస్తోంది. ఒకవైపు ఈ ద్రోహం చంపుతుంటే.. మరోవైపు షో నాయకులు డ్రామా అభ్యర్థుల కు తల నొప్పిగా మారింది. ఇంకొందరు నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం పనిచేయకపోయినా తామంతా చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూమావ ల్లే గెలుపు సాధ్యమనే వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టిస్తున్నారు. ఓట్ల కోసం అహర్నిశలు తిరుగుతున్న అభ్యర్థులు, ఈ షోగాళ్ల అతి, ఒత్తిడి భరించలేకపోయినా ఎన్నికలయ్యే వరకు సహించక తప్పదనే పరిస్థితిలో పోటీలో ఉన్నారు

**గ్రామ పంచాయతి ఎన్నికల్లో**

. ఈ భయానక వాతావరణంలో అభ్యర్థులు తమ సమాచారాన్ని గోప్యంగా ఉంచేందుకు నానా తంటాలు పడుతున్నారు. ముఖ్యంగా సెల్ఫోన్లలో మాట్లాడాలంటే జంకుతున్నారు. ఎందుకంటే కాల్ రికా ర్డింగ్ చేసి వైరల్ చేసే అవకాశం కోవర్టులకు ఉంది. కోవర్టులు, షో నాయకులు, రెచ్చగొట్టే శక్తులు ఈ మూడు ప్రమాదాలు కలిసి పల్లె రాజ కీయాల్లో వేడిని తారాస్థాయికి చేర్చాయి. చలి కాలంలోను రాజకీ యాలు మాత్రం తారస్థాయికి చేరాయి .

# 8వ వార్డు అభ్యర్థిగా గెలుపే నా ప్రధాన లక్ష్యం

**-ప్రజా సమస్యలు పరిష్కరిస్తాను.**
**-8వ వార్డును అభివృద్ధి పరుస్తాను.**
**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాచర్ల అంజయ్య గౌడ్.**

(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి)డిసెంబర్-12

రామకృష్ణకాలనీ గ్రామ 8వ వార్డు అభ్యర్థిగా మాచర్ల అంజయ్య గౌడ్ పోటీ చేస్తున్నారు.మాచర్ల అంజయ్య గౌడ్ మాట్లాడుతూ 8వ వార్డు ప్రజలకు మరియు ఉపజ్ఞహోమ్స్ లో ఉన్న ప్రజలకు నీళ్ళకు ఇబ్బంది లేకుండా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని,రోడ్లు వేయిస్తానని,ప్రతి వీధిలో లైట్లు లేని




చోట,వీధి లైట్లు ఏర్పాటు చేస్తానని,డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తానని,అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పథకకాలు అందేల కృషి చేస్తానని,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని,గ్రామ ప్రజలకు, వార్డు ప్రజలకు ఏ సమస్యవచ్చిన అందుబాటులో ఉంటానని,ప్రజా సేవ నాకు ముఖ్యమని,నన్ను ఆశీర్వదించండి.మీ బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి.8వ వార్డు అభివృద్ధి పరుస్తానని,గెలుపే నా లక్ష్యమని కావున వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటును స్టూలు గుర్తుపై ఓటు వేసి మాచర్ల అంజయ్య గౌడ్ అను నన్ను అధిక మెజారిటీతో గెలిపించగలరని మనస్ఫూర్తిగా ప్రజలకు తెలియజేసుకుంటున్నాను.

# నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రణవ్

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.గ్రామ సమస్యలకు పరిష్కారం చూపెట్టండి.**
**- పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.**
**- గెలిచినా,ఓడినా ప్రజల మధ్యే ఉంటున్నా...సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా..**

హుజురాబాద్ డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని,గెలిచినా,ఓడినా ప్రజల మధ్య ఉంటూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తున్నానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రదీప్-మమత తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనీ,భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నాగారం గ్రామంలోనీ అంజన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ఎన్నిక ప్రచారం అయినా ఇక్కడి నుండే ప్రారంభిస్తున్నామని, హుజూరాబాద్ నియోజకవర్గానికి ఈశాన్యాంగా ఉన్న ఈ ప్రాంతం,ఇక్కడి ఆంజనేయ స్వామి అత్యంత మహిమ కలిగినదని,స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల,గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.





# అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులకు జై కొట్టిన ఓటర్లు

**-గామ అభివృద్ధికి అధికార పార్టీకి పగ్గాలు**
**-ఉప సర్పంచ్‌బీ దుంపల మోహన్ రెడ్డి ఏన్నిక**

భిక్కనూరు,డిసెంబర్12 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో అఖండ భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి బాల్యాల రేఖ సుదర్శన్ ఘన విజయం సాధించారు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రేఖ సుదర్శన్ తన సమీప రెబల్ అభ్యర్థి పెద్ద బచ్చ గారి సరిత నరసింహారెడ్డి



పైన 1279 ఓట్లతో భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు, ఈ ఓట్ల లెక్కింపు ఆలస్యంగా ప్రారంభమై తెల్లవారుజాము వరకు కొనసాగింది ఏది ఏమైనా గ్రామం అభివృద్ధి జరగాలని ఉద్దేశంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో వారు బలపరిచిన అభ్యర్థులు18 గ్రామాలకు, 11 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం వేసింది, బిఆర్ఎస్ పార్టీ05 స్థానాలు, బిజెపి 01 స్థానం, 01స్వతంత్ర అభ్యర్థికి ఓటర్లు గ్రామ అభివృద్ధి సాధనకై ఓటు వేసి గెలిపించమని ఓటర్ మహాశయులు తెలిపారు.

# అన్ని గ్రామాల్లో అభివృద్ధి ఘనత కేసీఆర్ దే మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి

తెలంగాణ పత్రిక,సూర్యాపేట , డిసెంబర్ 12

సూర్యాపేట నియోజకవర్గం పరిధిలోని చివ్వేంల, పెన్ పహాడ్ మండలాల్లో చందుపట్ల, భక్తలాపురం, చీదేళ్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నీ గ్రామాల్లో అభివృద్ధి ఘనత కెసిఆర్ దే అని ప్రజలకు తెలుసని రేవంత్ పాలనలో అన్నీ అమ్మకాలు, అరాచకాలే తప్పఏమి చేయలేరు. మళ్లీ వచ్చేది కెసిఆర్ నాయకత్వంలో %దీ=ూ% ప్రభుత్వమే..రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం రాబోయే రెండేళ్లు చేస్తారనే నమ్మకం ఎవ్వరికీ లేదు అని ఆ పార్టీ



మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారు కెసిఆర్ ఇచ్చిన పథకాలే సక్కగ ఇవ్వలేక సగం ఎగగొట్టినా చరిత్ర కాంగ్రెస్ దన్నారు.వడ్లకు బోనస్, తులం బంగారం, మహిళలకు 2500, పెన్షన్ ల పెంపు ఇలా అన్నీ మోసాలే తప్ప ఇందిరమ్మ ఇండ్లను నమ్ముకుంటే ఉన్న ఇల్లు పీకి పందిరేసినట్లే అని కెసిఆర్ నిర్మాణాలు చేపట్టి అందరిలో ఆనందం నింపితే.. రేవంత్ కూల్చివేతలతో అందర్నీ కన్నీళ్లు పెట్టించిండు కాంగ్రెస్ అంటే గుర్తు వచ్చేయి కమిషన్లు కొట్లాటలే అని ప్రజలు నవ్వుతున్నారు అన్నారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే.. బిఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యం అన్నారు.కాంగ్రెస్ చిల్లర మూకలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదు ధైర్యంగా నిలబడి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అని కోరారు.

# శివపార్వతుల కళ్యాణం లో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్లోని కాలభైరవ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు ధర్మారెడ్డి ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువల రమేశ్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ యువనాయకులు బోరంపేట మురళి కృష్ణ ముదిరాజ్ ఆడెపు రమేశ్ భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ తోటలో అంతర్ పంట కూరగాయల సాగులో అధిక లాభం

ఓదెల డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక)

ఆయిల్ ఫామ్ తోటలో అంతర్ పంట కూరగాయల సాగు చేస్తూ అధిక లాభాలు పొందుతున్న రైతు .జక్కుల కనక స్వామి స్థానిక వివరాల్లోకెళ్తే. ఓదెల మండలంలోని కొమిర గ్రామానికి చెందిన ఓ రైతు గత కొన్ని సంవత్సరాలుగా కూరగాయలు సాగు చేస్తూ అధిక లాభాలు పొందుతున్నాడు ఆయిల్ ఫామ్ తోట పెట్టి గత మూడు సంవత్సరాలు



గడుస్తున్న అందులో అంతర్ పంట కూరగాయలు బిర చిక్కుడు టమాట బెండ చోర కాయ బిన్నీస్ గోరుచిక్కుడు కూర బొబ్బర తదితరుల పంటలు సాగుచేస్తూ అధిక లాభాలు పొందుతున్నారని దానిద్వారా ఆయిల్ ఫామ్ చెట్ల కూడా ఎంతో మేలు జరుగుతుందని నిత్యం కూరగాయలు వేయడం ద్వారా ఆయిల్ ఫామ్ చెట్లకు మంచి పోషణ అంది చెట్లు త్వరగా పెరుగుతాయని . రైతు అన్నాడు ప్రతి ఒక్కరు ఆయిల్ ఫామ్ సాగులో కూరగాయల పంటలు వేసుకొని లాభాలు పొందాలని తెలిపారు.

# జాడి గ్రామ సర్పంచ్ గా ఘన విజయం పొందిన నర్సన్న జ్యోతి

బోధన్ మండలం తెలంగాణ దినపత్రిక: డిసెంబర్.12

బోధన్ మండల పరిధిలోని జాడి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలో రాష్ట్ర పంచాయతీ మొదటి విడుత ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా నర్సన్న జ్యోతి పోటీ చేసి ఉంగరం గుర్తుతో 104 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.గెలుపొందిన సందర్భంగా



నర్సన్న జ్యోతి మాట్లాడుతూ ఎన్నికలో ఈ అపూర్వ విజయం కొత్త నాయకత్వానికి ఉత్సాహాన్ని తెచ్చిందని తమ గ్రామాన్ని అభివృద్ధి బాటలు నడిపిస్తానని అదేవిధంగా గ్రామ ఐక్యతకు ప్రాధాన్యతను ఇస్తూ గ్రామములో నెలకొని ఉన్న అనేక సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో ముందు ఉంటానని గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంమేనీ తెలియజేశారు. తమను గ్రామ పంచాయితీకి సేవ చేసే అవకాశం కల్పించిన ఓటర్లకు పేరుపేరునా హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ నాగర్ తండా సర్పంచ్ గా లక్ష్మీ బాయ్



తెలంగాణ దినపత్రిక: డిసెంబర్.12

రాజీవ్ నాగర్ తండా గ్రామ పంచాయితీ ఎన్నికలో లక్ష్మీ బాయ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు. గెలుపొందిన సందర్భంగా లక్ష్మీ బాయ్ మాట్లాడుతూ ఎన్నికలో ఈ అపూర్వ విజయం కొత్త నాయకత్వానికి ఉత్సాహాన్ని తెచ్చిందని తమ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అదేవిధంగా గ్రామ ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామములో నెలకొని ఉన్న అనేక సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో ముందు ఉంటానని గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంమేనీ తెలియజేశారు. తమను గ్రామ పంచాయితీకి సేవ చేసే అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## సంగారెడ్డి బి ఆర్ ఎస్ సర్పంచును సన్మానించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్లను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై స్పష్టమైన వ్యతిరేకత కనిపిస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో వెనుకబడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గ్రామ ప్రజలే ఓడించే శక్తిగా మారతారని ఆయన తెలిపారు. ఆర్ గ్యారంటీలకు ఒక్క గ్యారెంటీ లేని ప్రభుత్వాన్ని ఎందుకు గెలిపిస్తున్నారు డబ్బులు పెట్టి అని ఆయన ప్రశ్నించారు. వేల రూపాయలు ఖర్చుపెట్టి ఓట్లు వేయించుకుంటే అది ప్రభుత్వం కాదు స్పష్టమైన మెజారిటీతో నిజాయితీగా గెలిచినప్పుడు ఆయన సర్పంచ్ ఆయన ఎమ్మెల్యే అని గుర్తు చేశారు. ప్రతి విలేజ్లో పైసలు పంచి గెలిచినటువంటి కాంగ్రెస్ సర్పంచ్లకు మాట్లాడే శక్తి ఉండదని పైసల్ తీసుకున్న వ్యక్తులు సర్పంచ్ను అడిగే హక్కు ఏమి ఉండదని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ గ్రామపంచాయతీ సర్పంచులు డబ్బులు వంచకుండా గెలవడం నిజాయితీగా గెలిచారని ఆయన స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్లలో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుంది కాబట్టి సర్పంచు గెలిచినా ఒకటే గెలవకుండా ఒకటే అని ఆయన తెలియజేశారు. గెలిచినా సర్పంచులు మాత్రం గ్రామ అభివృద్ధిలో తోడ్పడాలని ఆయన వివరించారు.

## చౌదరిగుడ ఉప సర్పంచ్ గా సంతపూరి ప్రేమ్ రాజ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో గురువారం నాడు ఎన్నికల వాతావరణం హాట్ హాట్ గా సాగాయి.ఎన్నికలలో చౌదరి గూడ గ్రామపంచాయతీ ఒకటవ వార్డు మెంబర్గా ఘనవిజయం సాధించిన గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సంతపురి ప్రేమ్ రాజ్ తోటి వార్డు సభ్యులు తనని ఉపసర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంతపురి ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ చౌదరిగుడ గ్రామపంచాయతీలో ఒకటవ వార్డు మెంబర్ గ తనని ఎన్నుకున్న ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కార దిశగా తన వంతు పాత్రను శ్రద్ధతో వహిస్తానని అన్నారు.

## మల్లాపూర్ యాదవ సంఘం కమ్యూనిటీ హాలును ప్రారంబించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

-కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక



మల్లాపూర్ డివిజన్ పరిధిలో మల్లాపూర్ యాదవ సంఘం నూతన కమ్యూనిటీ హాలును ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు అల్లాడి కృష్ణ యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్, అల్లాడి నర్సింహా యాదవ్, గుండు ఐలయ్య యాదవ్, వీరస్వామి యాదవ్, ఐలయ్య యాదవ్, సంతోష్ యాదవ్, మల్లికార్జున్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రాజ్ కుమార్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులతో పాటు స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేయండి..

-కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు.

-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )





గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా శుక్రవారం రోజున జూలపల్లి మండలం పెద్దాపూర్, సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి, భూపతిపూర్, నరసయ్యపల్లి, బొంతకుంటపల్లి, కందునూరుపల్లి, నారాయణపూర్ చిన్న బొంకూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ సర్పంచ్ అభ్యర్థుల బ్యాలెట్ నమూనాలతో ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ముందుగా సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని రామాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాదిరిగా అనేక హామీలను నెరవేర్చుతూ ప్రజల ముంగిటకు తీసుకురావడం జరుగుతుందన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు అనేక విధాలుగా దోపిడీకి గురయ్యారని చెప్పారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో వడ్ల కోత పేరిట అందినంత దోచుకున్నారని చెప్పారు. తాను ఎలాంటి కోతలు లేకుండా సెంటర్లలో వడ్ల కొనుగోల్లను చేపట్టి రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటున్నామని చెప్పారు. త్వరలోనే రైతులకు సన్న వడ్లకు సంబంధించిన బోనస్ డబ్బులను కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. గ్రామాలలో పక్కా ప్రణాళిక కార్యాచరణతో ప్రజలు కోరిన పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. మాట తప్పే ప్రసక్తి లేదని అన్నారు. అలాగే నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అగ్రభాగంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలతో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి నిధులు అందిస్తూ గ్రామాలను సస్యశ్యామలం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులుగా గెలిచి మరింత అభివృద్ధికి దోహదపడతారని తెలిపారు. మరో మూడు సంవత్సరాల కాలం ఉందని అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం జోరు

-కాంగ్రెస్ అభ్యర్థి విజయం గ్రామాభివృద్ధికి కీలకం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల డిసెంబర్ 12.తెలంగాణ పత్రిక.





కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం జీవన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాలకు ప్రభుత్వ నిధులు రావాలంటే అధికార పార్టీకి చెందిన అభ్యర్థి స్థానిక స్థాయిలో ఎన్నిక కావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తన నియోజకవర్గ అభివృద్ధికి కోట్లు రూపాయల నిధులను తీసుకువచ్చిన విషయాన్ని తెలిపారు.కోడిమ్యాలకు 30 లక్షల సిసి రోడ్లకు. 84 ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయించి హార్దులకు ఇవ్వడం జరిగింది. 12 లక్షల కుల సంఘాల భవనాలకు ప్రొసీడింగులు ఇచ్చాము హైమాస్ లైట్లు పెట్టించాము మూర్కినీటి కాలువ కట్టించాము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల లోపు ఉపయోగించుకునేందుకు ఉచిత కరెంటు.రేషన్ షాపులు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నేను ఎవరి దగ్గర ఏ పని చేసినా ఒక్క రూపాయి కూడా ఆశించలేదు ఇకముందు కూడా మహిళ సంఘాలకు నువ్వు కొట్టి స్తాను రైతులకు రోడ్డు వేయిస్తాను. బస్టాండ్ ఉపయోగం లోకి తీసుకు వస్తాను మహిళలకు టాయిలెట్ కట్టిస్తాను. ప్రతీ రోజు ఏ గ్రామానికి ఏమి అవసరం, ఏ మండలంలో ఏ సమస్య ఉందనే విషయాలపై ఆలోచించి పనిచేస్తున్నాను.అని అన్నారు.మాజీ పాలకుల వైఫల్యాలను గుర్తుచేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం తప్ప ఇతర మార్గం లేదని వాదించారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే ఎమ్మెల్యే దగ్గరకు రాలేక గ్రామ సమస్యలు పరిష్కారం కాని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.“ఆలోచించకుండా వేసే ఓటు ఐదేళ్లు అవస్థలు పెట్టుతుంది. ఇతర పార్టీల మాయమాటలు నమ్మితే గ్రామాల్లో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుంది,” అని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇంకా మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగనున్నందున ఈ కాలంలో గ్రామాలను పురోగతిపథంలో నిలపాలని ఎమ్మెల్యే సత్యం పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇళ్ల కలలు సాకారమయ్యాయని గుర్తు చేశారు.గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రత్యామ్నాయం అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, వివిధ ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కావ్వాల్‌లో కొత్త శకం: రికార్డు మెజారిటీతో సక్రు నాయక్, విష్ణు పట్టం

-‘మహా కవ్వాల్ డెవలప్‌మెంట్ ప్లాన్’ మొదలు!

తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 12



కావ్వాల్ (గ్రామాభివృద్ధి ప్రతినిధి): కావ్వాల్ గ్రామ రాజకీయం ఒక సరికొత్త మలుపు తీసుకుంది. ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, గ్రామస్తులు ఏకమై, లకవత్ సక్రు నాయక్‌ను సర్పంచ్‌గా, యువ నాయకుడు నల్లతిగల విష్ణును ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఈ విజయం కేవలం ఓట్ల లెక్క కాదు, రాబోయే ఐదేళ్లలో అభివృద్ధి విప్లవాన్ని కోరుకుంటున్న గ్రామ ప్రజల ఏకగ్రీవ నిర్ణయానికి నిదర్శనం.

**‘దశ మార్పు’ కోరిన కావ్వాల్ ఓటర్లు**

ఈ ఎన్నికల్లో ప్రజలు తమ ‘రైతుల బలం’, ‘యువత శక్తి’ ని పూర్తి స్థాయిలో ప్రదర్శించారు. సక్రు నాయక్ నేతృత్వంలోని పది మంది వార్డు మెంబర్‌ల బృందంపై ప్రజలు అపారమైన విశ్వాసం ఉంచారు. సర్పంచ్ లకవత్ సక్రు నాయక్ అనుభవం – నమ్మకానికి ప్రతీక ఉప సర్పంచ్ నల్లతిగల విష్ణు యువ నాయకత్వం, ప్రజల్లో పలుకుబడి 1-10 వార్డులు రాథోడ్ శ్రీనివాస్, బనవత్ లావణ్య, రామాటెంకి తిరుమల, లకవాత్ రవీందర్, మలవత్ సరోజ, రాథోడ్ రాజేష్, పోడేటి మల్లేష్, గుడ్ల సాయి కుమార్, రాథోడ్ శిల్ప విభిన్న గ్రామస్తుల వ్యాఖ్య: “ఎప్పుడూ లేనంతగా ఈసారి ప్యానల్ అంతా ఒకే విజన్‌తో ఉంది. పాత పద్ధతులకు గుడ్‌బై చెప్పి, కొత్త మార్పు రావాలి. అందుకే వీరికి ఓటేశాం,” అని వృద్ధులు, యువకులు ఉద్వేగంగా తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు.

వీధుల్లో సంబరాలు: పూలదండలు, స్వీట్లు, భవిష్యత్తుపై చర్చ ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం కావ్వాల్‌లో ఒక్కసారిగా ఉత్సవ వాతావరణం నెలకొంది. వీధులన్నీ రంగులమయమయ్యాయి. గ్రామస్తులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి, కొత్త సర్పంచ్, ఉప సర్పంచ్‌కు భారీ పూలదండలు వేసి, నోరు తీపి చేశారు. ఈ సందర్భంగా నాయకులను మోస్తూ ఊరేగించారు. ముఖ్యంగా, ఈ అభినందన సభ కేవలం అభినందనలకు మాత్రమే పరిమితం కాలేదు. గ్రామ పెద్దలు, కొత్త పాలక వర్గం ఒకే చోట కూర్చుని, రాబోయే ఐదేళ్లలో ‘మహా కవ్వాల్ డెవలప్‌మెంట్ ప్లాన్’ గురించి క్లుప్తంగా చర్చించుకున్నారు. ఇందులో భాగంగా ముఖ్యంగా: ప్రతి ఇంటికీ నీటి వసతి (మిషన్ భగీరథ తరహాలో)

?ప్రతి వార్డులో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు

నాయకుల ప్రతిన: ‘కావ్వాల్ మోడల్‌ను సృష్టిస్తాం!’ సర్పంచ్ లకవత్ సక్రు నాయక్ మాట్లాడుతూ, “మీరు చూపిన ప్రేమకు, మాపై ఉంచిన నమ్మకానికి రుణపడి ఉంటాము. ఈ గ్రామం అభివృద్ధికి మేము డబుల్ ఇంజిన్ లాగా పనిచేస్తాం. కేవలం మాపై ఓట్లు వేసినవారికే కాదు, ప్రతి ఒక్క కావ్వాల్ పౌరుడికి సేవ చేస్తాం. కావ్వాల్ మోడల్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతామని ప్రతిన చేస్తున్నాను,” అని అన్నారు. ఉప సర్పంచ్ నల్లతిగల విష్ణు, యువత తరపున మాట్లాడుతూ, “ఇప్పటినుండి మా మాటలు కాదు, మా పనితీరు మాట్లాడుతుంది. అభివృద్ధి పనుల విషయంలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తాం. పదేళ్లలో చేయాల్సిన అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపిస్తాం,” అని భరోసా ఇచ్చారు. సంక్షిప్తంగా, కావ్వాల్ గ్రామస్తులు ఈ ఎన్నికల ద్వారా తమ గ్రామానికి అద్భుతమైన అభివృద్ధిని కొని తెచ్చుకున్నారనే చెప్పాలి.

# ప్రాథమిక పాఠశాలలో సమస్యలు

**-రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**
**-పరిష్కారాని కై కృషి చేస్తానన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక



మండల ప్రాథమిక పాఠశాల రామాంతపూర్ లో గల పాఠశాలలో 255 మంది విద్యార్థులకు టీచర్స్ 8 మంది కావల్సి ఉండగా నలుగురు టీచర్స్ ఉన్నారు ఉపాధ్యాయులు లేకపోవడం విద్యార్థులకు సరైన పద్ధతిలో భోధన చేయలేక పోతున్నాం. కావున విద్యావాలంటరు టీచర్ను మీ ద్వారా పంపగలరు పాఠశాల ప్రైమిసన్ నందు హైస్కూల్ విద్యార్థులు సుమారు 700 మొత్తం ప్రైమరి హైస్కూల్ కలిపి 1000 మంది విద్యార్థులు ఉండడంతో మంచినీరు సరిపోవడం లేదు. మాకు అదనపు కనెక్షన్ ఇప్పించగలరు, యూరినల్స్ డ్రైలేజ్ బయటకు వెళ్ళే దారి బాగోలేక దుర్గంధపు వాసనతో విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది ఎం డి ఎం పథకము క్రింద విద్యారులందరికి ఇక్కడే వంట చేసి పెట్టే అవకాశం ఉన్నప్పటికి దానికి షేడ్డు లే లేకపోవడంతో వర్షం పడినప్పుడు చాలా ఇబ్బంది కలుగుతుంది. కావున పాఠశాల నందు తరగతి గదులు సరిపోక పోవడంతో విద్యార్థులకు భోదన బయట చేయల్సి వస్తుంది మాకు బిల్డింగ్ పైన మూడు రూమ్లు ఏర్పాటు చేయాలని కోరారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు

**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,**

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,12 (తెలంగాణ పత్రిక):



జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి ఘటనలు తవులేకుండా నిష్పక్షపాతంగా జరగడంలో పోలీసు అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని ఆయన ప్రశంసించారు.ఈ నెల 14న శంకరంపేట్-ఆర్, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్, నార్సింగి, రామాయంపేట్, నిజంపేట్, మెదక్ మండలాల్లో జరగనున్న రెండో విడత ఎన్నికలకు సంబంధించి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్పీ పేర్కొన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్‌కు 44 గంటల ముందు నుంచి సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని, అంటే 12-12-2025 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్లు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పహారా బృందాలు, నిఘా బృందాలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్‌లను సిద్ధంచేశామని తెలిపారు. జిల్లాలో ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు 163 BNSS (144 సెక్షన్) అమల్లోకి వస్తుందని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల లోపు ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదని చెప్పారు. పోలింగ్‌కు 44 గంటల ముందు ఏ విధమైన ప్రచార కార్యక్రమాలూ, ర్యాలీలూ, సమావేశాలూ పూర్తిగా నిషేధించబడ్డాయని, అలాగే ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలకు కూడా అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలి

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 12.







శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ మ్యానియా కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ ఫ్లాగ్ ను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి స్పోర్ట్స్ లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. అనంతరం విద్యార్థులు అనేక క్రీడలలో సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అన్ని ఆటలకు, అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చిన విధానం ఎంతో ప్రశంసనీయమని కార్పొరేటర్ అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. ఒకే వేదికపై ఎన్ని విభిన్న క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు అందుబాటులో ఉండటం అత్యంత అభినందనీయమని విద్యార్థుల అభివృద్ధికి ఎటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అని పేర్కొన్నారు. క్రీడలతో మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. శిక్షణ పట్టుదలతో ముందుకు సాగి రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేటు స్కూల్ కరస్పాండెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ ఆర్ పవన్ కుమార్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, జనరల్ సెక్రెటరీ త్రిమూర్తులు, ట్రెజరర్ సలీం, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, విజయ్ కుమార్, నాని బాబు, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ గణేష్, కల్చరల్ సెక్రెటరీ శైలజ, సుజీవన్ బాబు, సుస్మిత, పురుషోత్తం, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ విజయ్, సురేష్ బాబు, కాజా హాబీబుద్దీన్, స్పోర్ట్స్ సెక్రెటరీస్ కమలేష్, అభిషికిత్, వీరేష్ కుమార్, కమ్యూనికేషన్ సెక్రెటరీస్ సైమన్, ప్రాధ్యుమ్న కుమార్, దేవానందం, భానుచందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సత్యనారాయణ, స్వాములు, సంతోష్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సి డి సి చైర్మన్, మండల అధ్యక్షుని సేవలు మరువలేనివి

**-మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు,**
**-యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్.**

సదాశివపేట,డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక)



గ్రామపంచాయతీ జరిగినటువంటి ఎన్నికల్లో సదాశివపేట మండలంలోని 18 గ్రామపంచాయతీలు కాంగ్రెస్ కైవాసం చేసుకోవడం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టిజిఐఐసి నిర్మల జగ్గారెడ్డి సహకారంతో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి మరియు మండల అధ్యక్షుడు సిద్దన్నలు కలిసి సదాశివపేట మండలంలోని మెజార్టీ పరంగా పంచాయతీలు గెలవడం సంతోషకరమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ లు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సి డి సి చైర్మన్ రామ్ రెడ్డికి మరియు మండలాధ్యక్షుడు సిద్దాన్నకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ వారికి శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. చిరు మాట్లాడుతూ సిద్దన్న రామ్ రెడ్డి, సిద్దన్నలు ఎన్నికల సమయంలో ఎప్పటికప్పుడు సర్పంచ్ అభ్యర్థులకు సూచనలిస్తూ, విజయం దిశగా దూసుకెళ్లేవిధంగా వారు కార్యకలాపాలు సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో చింటూ, హెూమ్, శరత్, భరత్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖపూర్ లో హెూరెత్తిన ప్రచారం

**-ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి "వేముల సంగీత-ప్రవీణ్"**
**-"ఫుట్బాల్" గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి**

వెల్గటూర్ డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక)



వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామం లో ప్రచారంలో దూసుకుపోతూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. అదేవిదంగా ఊరి సమస్యలను పరిస్కారం చూపుతానని అదేవిదంగా మన శాఖపూర్ గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం అంటున్న అభ్యర్థి వేముల సంగీత -ప్రవీణ్ తమ గుర్తు ఫుట్బాల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవలసిందిగా గ్రామ ప్రజలను కోరుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన తొలి విడత పంచాయితీ ఎన్నికలు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్యలి**

సంగారెడ్డి, డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి)...



జిల్లాలో తొలి విడతగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. తొలి విడత పోలింగ్ ముగిసిన నేపథ్యంలో, రెండవ విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు సహకరించిన అధికారులు, ఎన్నికల సిబ్బందికి, పోలీసులు, గ్రామ స్థాయి సిబ్బందికి, ఓటర్లు, మీడియా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

# తంగడపల్లి ఉపసర్పంచ్‌గా ఇప్పపల్లి రాజు ఎన్నిక



సదాశివపేట,డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట మండలంలోని తంగడపల్లి గ్రామంలో జరిగిన గ్రాంపంచాయతీ ఎన్నికల అనంతరం, 10 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఇప్పపల్లి రాజును ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్‌గా ఎన్నికైన ఇప్పపల్లి రాజు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా తంగడపల్లి ఆరవ వార్డులో టిడిపి, బిఆర్ఎస్ పార్టీలే ఆధిపత్యం కలిగి ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు న్యాయం చేసి విజయం సాధించిపెట్టారని తెలిపారు. మొదటిసారిగా ఆరవ వార్డులో కాంగ్రెస్ జెండాను తానే ఎగరవేయడం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం రాములు, వడ్ల నాగేష్, ఇప్పపల్లి జగదీశ్వర్, నాయికోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించండి సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్



చిలుకూరు : డిసెంబర్ 12(తెలంగాణ పత్రిక)

కూటమి పార్టీలు బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి వేమూరి సురేష్ అన్నారు. శుక్రవారం గ్రామములో పెద్ద ఎత్తున వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం కట్ట కొమ్ముగూడెం రామాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూటమి సర్పంచ్ అభ్యర్థిగా వేమూరి సురేష్ అనే నేను పోటీ చేస్తున్నాను. ఎన్నికల గుర్తు కత్తెర పై గ్రామ ప్రజలు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన గుర్తు కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జనపనేని కృష్ణారావు, అయినాల ఉపేందర్, ఎస్ కె పాషామియా, తిప్పిరి శెట్టి బసవయ్య, అలసగాని బ్రహ్మం వెమూరి రామారావు, వేముల వెంకయ్య పుల్లూరి అచ్చయ్య కట్టుకోల వెంకన్న వేమూరి నాగేశ్వరరావు, పుల్లూరి శ్రీనివాస్ రావు, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధరావత్ తండలో దూసుకుపోతున్న అభ్యర్థి బానోత్ కాంతి ప్రచారం

దేవరుప్పుల, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక):



మండలంలోని ధరావత్ తండలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బానోత్ కాంతి ప్రచారంలో దూసుకుపోతున్నది. శుక్రవారం ధరావత్ తండా జిపి పరిధి లోని ధరావత్ తండ తో పాటు పచ్చర్ల బావి తండ, ఇంకా మిగతా తండాలలో కార్యకర్తల ర్యాలీతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి మొదటి ప్రాధాన్యత ఓటు ఉంగరం గుర్తుకు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా వార్డు సభ్యులు తమ తమ గుర్తులను ఆయా వార్డుల్లో ఓటర్లకు చూపిస్తూ ఓటు వేయాలని కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# సహకార కేంద్ర బ్యాంక్ వాణిజ్య - వాహనముల రుణాలు




**చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 12**

చండూరు సహకార కేంద్ర బ్యాంక్ నందు వాణిజ వాహనాల రుణముల మంజూరీలో భాగంగా గుండ్ల శంకర్, పసునూరు దరఖాస్తుదారులకు జెసిబి రుణము 30 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్యాంకు డైరెక్టర్, ఎఫ్ ఎస్ సి ఎస్ చండూరు చైర్మన్ శ్రీమతి కోడి సుష్మ, మరియు కౌన్సిలర్ కోడి వెంకన్న, బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు. దీనిలో భాగంగా బ్యాంకు డైరెక్టర్ శ్రీమతి కోడి సుష్మ, మాట్లాడుతూ బ్యాంకు యందు వాణిజ్య వాహనాల నిమిత్తము వివిధ రకాల వాహనాలు అనగా ట్రక్కులు , లారీలు, జెసిబి లు, కార్లు, బస్సులు, అన్ని రకాలైన వాహనాలకు వ్యవసాయ భూమిని ఒక ఎకరం నుండి మూడు ఎకరాల వరకు బ్యాంకు నందు తన కా ఉంచుకొని అతి తక్కువ వడ్డీ రేటుకు ఆరు నెలలకు ఒకసారి చొప్పున వాయిదా తో రుణము మంజూరు చేయుచున్నారని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆదరించి గెలిపిస్తే.....అభివృద్ధి చేస్తా

**–మాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బెల్లి అశోక్ యాదవ్**

**–ఉంగరం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి**

**యాచారం డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక ):–**



రంగారెడ్డి జిల్లా,యాచారం మండంలోని మాల్ గ్రామ సర్పంచ్‌గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అభ్యర్థి బెల్లి అశోక్ యాదవ్ అన్నారు.శుక్రవారం గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని,అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్ధంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన తనకు సేవ చేసే భాగ్యం కలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.గతంలో తమ బాపు గ్రామ అభివృద్ధికి ఎంతో సేవ చేశాడని గుర్తు చేశారు.తనకు ప్రజా సేవ చేయాలని తపన ఉందని గ్రామస్తులు అలోచించి ఓటు వేయాలని సూచించారు.తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి,గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.

# క్రికెట్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన మరియానికేతన్ విద్యార్థులు



**చండూరు డిసెంబర్ 12 తెలంగాణ పత్రిక**

చండూరు మండల కేంద్రంలోని మరియానికేతన్ విద్యార్థులు డిస్పాచ్(11) లెవెన్ క్రికెట్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించినారు. ఈ సందర్భంగా మరియానికేతన్ సంస్థ అధినేత సిస్టర్ లూసి రోజ్,ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అభినందనలు తెలిపి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇలాంటి ఆటల పోటీల్లో పాల్గొని మున్ముందు ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని... క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనీయమని క్రీడల వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ పద్మ లత, ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన, సిస్టర్ తెరిస్సా సిస్టర్ సింధు, సిస్టర్ ఆరోగ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు పాలకూరి గణేష్, ఉపాధ్యాయులు బోడ లింగస్వామి, సిద్ధి నాగరాజు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# పల్లా సుందర్ రామ్ రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ లో చేరికలు

**దేవరుప్పుల, డిసెంబర్ 12 (తెలంగాణ పత్రిక):**



మండలంలోని బంజారా గ్రామంలో శుక్రవారం పలు పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పళ్ళ సుందర్ రాంరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని కాంక్షించి పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలను ఇచ్చి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం కోల్పోయినందువల్లే మొదటి దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అధిక సీట్లు సాధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి రెండేళ్ల పరిపాలనలో ప్రజల్లో అసంతృప్తి ఏర్పడి జిపి ఎన్నికల్లో నూరేళ్లు నిండిపోయాయన్నారు. ఈ ఎన్నికల్లో డిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలను తమ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీగారి శ్రీశైలం, దారావత్ మంగు, దారావత్ భీమా, దారావత్ రవి, చింతల ఉప్పలయ్య, దారావత్ కృష్ణ చేరారు. కార్యక్రమంలో మండల నాయకులు వంగ అర్జున్, కుతాటి నరసింహులు, మధు, అభ్యర్థి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పడ్డ డివిజన్ల పునర్విభజనపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం

**శేర్లింగంపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 12.**





డివిజన్ల సరిహద్దుల విషయాలలో ఫిర్యాదులను లోపాలను స్వీకరించి జిహెచ్ఎంసి కార్యాలయానికి అందజేయాలని కోరిన నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నేతలు,

పెరిగిన డివిజన్ల ద్వారా అందరికీ సముచిత స్థానం లభిస్తుంది గెలుపే లక్ష్యంగా పనిచేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచనలు, సలహాల సమావేశం ఏర్పాటు ఈరోజు కొండాపూర్ మసీదు బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇంచార్జ్ ఆలే భాస్కరరావు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ సమక్షంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఇంఛార్జి ఆలే భాస్కరరావు మాట్లాడుతూ అధికారపార్టీ కి అనుకూలంగా డివిజన్ల విభజన జరిగిందని, బీజేపి నాయకులు, కార్యకర్తలు ప్రజలనుండి అభ్యంతరాలు, సలహాలు స్వీకరించి జిహెచ్ఎంసి అధికారులకు అందజేయాలని కోరారు, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలు సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికి ఇది మంచి అవకాశమని, పోటీ చేయాలనుకునే వారు రేపటి నుండే ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నించాలని, పోటీ నిలిచే ప్రతి ఒక్కరికీ మా నుండి, పార్టీ నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కంటే నూతనంగా పెరిగిన డివిజన్ల సరిహద్దులు, మరియు ఒడిదుడుకులను గుర్తించి జిహెచ్ఎంసి కార్యాలయానికి నియోజకవర్గం తరఫున ఫిర్యాదులు అందజేయాలని కోరుతూ పెరిగిన డివిజన్లో దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో నిలవాలని సూచిస్తూ చాలామంది నాయకులకు పోటీ చేసే అవకాశం మరియు ప్రజా సేవ చేసే సమయం ఆసన్నమైంది కావున నేటి నుంచే పోటీలో నిలిచేవారు జిహెచ్ఎంసి ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని ముఖ్య అతిథులు నాయకులు , కార్యకర్తలకు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో కొత్త ఓటర్లపై దృష్టి, బోగస్ ఓట్లను తొలగించడం, పార్టీ పరమైన కమిటీలను వేగవంతం చేసి శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, యువ మోర్చా, మహిళా మోర్చా, ఎస్సీ, ఎస్టీ మోర్చా, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

–మొదటి పేజీ తరువాయి: తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఎర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా.

## మార్గశిర బహుళ అష్టమి, శ్రీ కాలబైరవ స్వామి ఆవిర్భవించిన మార్గశిర బహుళ అష్టమిని కాలబైరవాష్టమిగా పిలుస్తారు

**డిసెంబర్ 12, (తెలంగాణ పత్రిక):**





–సేకరణ ఆనంద నరసింహారెడ్డి

కాలభైరవ నీవు ఎంత గొప్ప వాడవయినా బ్రహ్మ తల తెంపేశావు కాబట్టి నీకు బ్రహ్మహత్యాపాతకం అంటుకుంది.ఈ అయిదవ తలకాయ పుర్రెను చేతిలో పట్టుకుని పన్నెండు సంవత్సరములు భిక్షాటన చేసి ఆ కపాలంలో తిను.అపుడు నీ బ్రహ్మ హత్యా పాతకం పోతుంది, అని చెప్పాడు. బ్రహ్మహత్యాపాతకమును తొలగించుకునేందుకు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి అనేక క్షేత్రాలలో పర్యటించినా తనకు సోకిన బ్రహ్మహత్యాపాతకము తొలగకపోవడంతో కాలభైరవుడు శ్రీ మహావిష్ణువు వద్దకు వెళ్ళి ప్రార్థించాడు. కాలభైరవుడి ప్రార్థన విన్న శ్రీ మహావిష్ణువు కాలభైరవా నీవు శివుడి పుత్రుడవు కనుక శివుడితో సమానుడవు.బ్రహ్మ దేవుడి గర్వమును అణుచుటకు జనించినవాడవు.నీవు ఎన్ని తీర్థయాత్రలు చేసినా ఉపయోగం లేదు, కనుక నీవు కాశీ క్షేత్రానికి వెళ్ళు...కాశీ క్షేత్రంలో అడుగు పెట్టినంతనే నీ బ్రహ్మ హత్యాపాతకం భస్మమైపోతుంది అని సలహా యిచ్చాడు. విష్ణుమూర్తి సలహా మేరకు కాలభైరవుడు కాశీ నగరానికి చేరుకోవడంతోనే బ్రహ్మహత్యా పాతకం తొలగిపోగా బ్రహ్మ కపాలాన్నీ కాశీలో పూడ్చిపెట్టాడు.బ్రహ్మ కపాలం పూడ్చిపెట్టిన చోట ఏర్పడిన తీర్థమే నేటి కాశీ క్షేత్రంలోని "కపాల మోక్షతీర్థం"... కాశీలో కాలభైరవుడు విశ్వనాథ లింగాన్నిభక్తితో పూజించి తరించాడు.విశ్వనాధుడు భక్తికి మెచ్చి కొన్ని వరాలు ఇచ్చాడు... కాలభైరవ ఎవడు ఈశ్వరుని ధిక్కరించి బ్రతుకుతాడో వాడి ప్రాణోత్క్రమణము అవగానే నువ్వే కనపడతావు.దీనిని 'భైరవ యాతన' అంటారు.అప్పుడు జీవుడు నిన్ను చూసి హడలిపోతాడు.కానీ ఎవరు నీ గురించి వింటారో శివాలయమునకు వచ్చినపుడు ఎవరు కాలభైరవుడి యందు శిరస్సు వంచి నమస్కరిస్తారో వాళ్ళ పాపమును నీవు తీసివేయి, అలా తీసేసే శక్తిని నేను నీకు ఇచ్చాను కాబట్టి నిన్ను 'అమర్దకుడు' అని పిలుస్తారు. ఇక నుండి నీవు నా దేవాలయలలో క్షేత్ర పాలకుడిగా ఉంటావు.భక్తుల పాపములను నీవు తీసిన వాటిని నువ్వు తినేయ్యి.నువ్వు పాపములను తినేసి వాళ్ళను రక్షిస్తావు కాబట్టి నీకు 'పాప భక్షకుడు' అనే పేరును ఇస్తున్నాను.నిన్ను కాశీ క్షేత్రమునకు అధిపతిగా ఉంచుతున్నాను.నీ అనుగ్రహం ఉన్నవాళ్ళే కాశీక్షేత్ర ప్రవేశం చేస్తారు అని చెప్పాడు. మనల్ని కాశీ క్షేత్రంలోని కాలభైరవుడు ఆ క్షేత్ర ప్రవేశానికి అనుమతించిన క్షేత్రపాలకుడు కనుక అయ్యా నాకు లోపలికి ప్రవేశింపచేసి నా పాపములను దగ్ధం చేశావు కాలభైరవా' అని ఆ మహానుభావుడికి ఇంటికి రాగానే కృతజ్ఞతా పూర్వకంగా కాలభైరవ పూజ అని చేసి ఇక నుండి మంచి పనులు చేస్తాను అని అన్న సంతర్పణ చేస్తారు... ఈ మార్గశిర అష్టమి కాలభైరవజన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ ఆదిశంకరాచార్యుల వారు రచించిన కాలభైరవాష్టకం ను పారాయణ చేస్తారు.ఇలా కారభైరవాష్టమి నాడు శ్రీ కాలభైరవ స్వామిని స్మరించడం పూజించడం వలన సకల పుణ్య ఫలాలు కలుగుతాయి. శ్రీ కాలభైరవ స్వామిని పూజించడం వల్ల స్వప్నభయాలు దూరమవుతాయి, గ్రహదోషాలు కూడా తొలగిపోతాయి

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143